


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    PEN POWER TELUGU DAILY    ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1  సంచిక : 34  పేజీలు : 8  సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)  ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా  మంగళవారం 16 డిసెంబర్ 2025  వెల : 1/-రూ ॥

VOLUME :1  ISSUE : 34  PAGES : 8  EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )  PUBLISHED : KAVALI, NELLORE DIST,  TUE 16 DECEMBER 2025  PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ...

## మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో లోకేశ్ కీలక భేటీ

- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ
- రాష్ట్రవ్యాప్త నైపుణ్య గణనకు సహకరించాలని విజ్ఞప్తి
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు మద్దతు కోరిన లోకేశ్
- ఏపీలో ఏఐ మిషన్ వేగవంతానికి సాయంపై కీలక చర్చ
- లోకేశ్ వినతులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపట్టనున్న పలు కీలక ఐటీ, నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. లోకేశ్ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో చేపట్టనున్న నైపుణ్య గణన కోసం ఏఐ టెక్నాలజీతో రూపొందించిన 'నైపుణ్యం పోర్టల్' గురించి లోకేశ్ కేంద్ర మంత్రికి వివరించారు. ఇప్పటికే మంగళగిరిలో పైలట్ ప్రాజెక్ట్ నిర్వహించామని, ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే

వివరాలు 2లో..



# లోక్‌సభలో వైసీపీపై విమర్శల వర్షం కురిపించిన కేశినేని చిన్ని

- 17 మెడికల్ కాలేజీల హామీని నిలబెట్టుకోలేదని విమర్శ
- రూ.500 కోట్లతో రాజభవనం కట్టారని, ఆ డబ్బుతో కాలేజీలు కట్టొచ్చని వ్యాఖ్య
- పీపీపీకి, ప్రైవేటీకరణకు తేడా తెలియదా? అని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:లోక్‌సభలో అనుబంధ పద్దులపై జరిగిన చర్చలో టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా, మెడికల్ కాలేజీల విషయంలో ప్రజలను, విద్యార్థులను దారుణంగా మోసం చేసిందని ఆరోపించారు. నాలుగేళ్లలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తామని గొప్పలు చెప్పి, ఒక్కటి కూడా ప్రారంభించలేదని శివనాథ్ ఎండగట్టారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వైద్య రంగం పూర్తిగా పతనమైందని అన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పీపీపీ మోడల్‌లో కాలేజీలు నిర్మిస్తుంటే, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. పీపీపీ మోడల్‌లో 100 శాతం ప్రభుత్వ నియంత్రణ, 50 శాతం ప్రభుత్వ కోటా సీట్లు ఉంటాయని, వైసీపీ నేతలకు పీపీపీకి ప్రైవేటీకరణకు తేడా కూడా తెలియకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. వైసీపీ నాయకుడి

వివరాలు 2లో..



# ఇండిగో గందరగోళంపై పిల్... విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

- ఇప్పటికే ఢిల్లీ హైకోర్టులో విచారణ జరుగుతోందని వెల్లడి
- పిటిషనర్‌ను హైకోర్టునే ఆశ్రయించాలని సూచించిన ధర్మాసనం
- విమానాల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పిల్
- పరిస్థితి చక్కబడుతోందని ప్రకటించిన ఇండిగో యాజమాన్యం

వివరాలు 2లో..

# తాడిపత్రిలో మళ్లీ రాజకీయ వేడి..

## పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి సవాల్

- కేతిరెడ్డి ఫిర్యాదుపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి
- అక్రమ నిర్మాణాలు నిరూపిస్తే కూల్చేందుకు సిద్ధమని ప్రకటన
- పెద్దారెడ్డి తండ్రి విగ్రహానికి వినతిపత్రం ఇస్తామన్న జేసీ



పెన్ పవర్ డెస్క్:అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. భూకబ్జా ఆరోపణలపై పెద్దారెడ్డి చేసిన ఫిర్యాదుకు జేసీ ప్రభాకర్ రెడ్డి గట్టిగా బదులిచ్చారు. ఆరోపణలు చేయడం కాదు, దమ్ముంటే వచ్చి అక్రమ నిర్మాణాలు ఎక్కడున్నాయో నిరూపించాలని పెద్దారెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. ఎర్ర కాలువ, రహదారి నిర్మాణంపై కేతిరెడ్డి పెద్దారెడ్డి రెవెన్యూ శాఖకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి స్పందించారు. "ఎర్ర కాలువ, రోడ్డు కోసం స్థల యజమానులతో మాట్లాడి ఏడు మీటర్ల స్థలాన్ని పంచాయతీరాజ్‌కు అప్పగించాం. నిధులు లేకపోవడంతో ఆ పనిని ఆర్ అండ్ బీ శాఖకు బదిలీ చేశారు. వారు సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చారు. ఆ ప్రాంతంలోని భూమి మొత్తం ప్రైవేటు వ్యక్తులదే. వారే 20 మీటర్ల స్థలాన్ని రోడ్డు కోసం వదిలి ప్లాట్లు వేసుకున్నారు" అని జేసీ వివరించారు.

అయితే, ఇందులో అక్రమ ప్లాట్లు ఎక్కడున్నాయో పెద్దారెడ్డి వచ్చి నిరూపించాలని జేసీ డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలను నిరూపించాలంటూ తమ కౌన్సిలర్లు ఉదయం పెద్దారెడ్డి తండ్రి విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తారని తెలిపారు. "పెద్దారెడ్డి వచ్చి ఏ నిర్మాణం అక్రమమని చూపిస్తే, దానిని కూల్చివేయడానికి నేను సిద్ధం" అని జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

# వాజ్‌పేయి స్ఫూర్తితోనే మోదీ ప్రధానిగా ఎదిగారు

- నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడిన నేత వాజ్‌పేయి అని సత్యకుమార్ కితాబు
- మోదీ పాలనలో దేశంలో పెద్ద ఉగ్రదాడులు లేవని వ్యాఖ్య
- విశాఖ, అమరావతిలో త్వరలో మెట్రో రైలు ప్రాజెక్టులు వస్తాయన్న మంత్రి

వివరాలు 2లో..



# తిరిగి వస్తా... భారత అభిమానులకు మెస్సీ హామీ... ముగిసిన గోట్ టూర్

- ఢిల్లీలో ఘనంగా ముగిసిన మెస్సీ భారత పర్యటన
- అరుణ్ జైట్లీ స్టేడియంను ముంచెత్తిన అభిమానులు
- భారత అభిమానుల ప్రేమకు మెస్సీ భావోద్వేగం
- తప్పకుండా మళ్లీ వస్తానని అభిమానులకు హామీ
- క్రికెట్ పెద్దలతో భేటీ.. టీ20 వరల్డ్ కప్ టికెట్ అందుకున్న మెస్సీ

వివరాలు 2లో..



# రఘురామ కేసు: విచారణకు హాజరైన ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్

- రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో విచారణకు హాజరైన సునీల్ కుమార్
- గుంటూరు సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో సునీల్ కుమార్ విచారణ
- రెండో నోటీసుతో విచారణకు వచ్చిన సునీల్ కుమార్


పెన్ పవర్ డెస్క్:సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ గుంటూరు సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాటి నరసాపురం ఎంపీ, ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును సీఐడీ కస్టడీలో హింసించారన్న కేసులో సునీల్ కుమార్ ప్రధాన నిందితుడిగా (ఏ1) ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసుకు సంబంధించి

వివరాలు 2లో..



# ఏపీలో హార్ట్‌ఫుల్‌నెస్ విస్తరణ.. దాజీతో సమాలోచనలు జరిపిన సీఎం

- రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతి వనాన్ని సందర్శించిన చంద్రబాబు
- శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు దాజీతో ప్రత్యేకంగా సమావేశం
- ఏపీలో హార్ట్‌ఫుల్‌నెస్ కార్యాలయం ఏర్పాటుపై కీలక చర్చలు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రంగారెడ్డి జిల్లా చేగూరులోని ప్రఖ్యాత కన్హా శాంతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ అధ్యక్షుడు కమలేశ్ డి పటేల్ (దాజీ) ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు, దాజీ ప్రత్యేకంగా సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు.

వివరాలు 2లో..

# ఢిల్లీని కమ్మేసిన దట్టమైన పొగమంచు.. 100 విమానాల రద్దు

- 'తీవ్ర' స్థాయికి చేరిన వాయు నాణ్యత సూచీ
- వంద విమానాల రద్దు.. 300కి పైగా ఆలస్యం
- పలు రైళ్లు 6 నుంచి 7 గంటల పాటు ఆలస్యంగా నడుస్తున్న వైనం
- నిర్మాణాలపై నిషేధం, ఆఫీసులకు వర్క్ ఫ్రమ్ హోమ్
- ఢిల్లీకి 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీని ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది. వాయు కాలుష్యం 'తీవ్ర' స్థాయికి చేరడంతో నగరం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. గాలి నాణ్యత సూచీ (AQI) ప్రమా దకర స్థాయికి పడిపోవడంతో దృశ్యమానత (visibility) తగ్గింది. ఫలితంగా విమాన,

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# జనసేనలో ఈ డేంజర్ సిగ్నల్స్ ను ఎవరైనా గమనించారా?

జనసేన ఒకరకంగా సైలెన్స్ గా ఉంది. క్యాడర్ నుంచి నేతల వరకూ అందరూ నోటికి తాళం వేసుకున్నట్లే కనిపిస్తుంది. ఎవరు ఏమనుకున్నా ఇంతకు ముందు కనిపించిన జోష్ నేడు జనసేనలో కనిపించకపోవడం ప్రతి ఒక్కరూ పసిగట్టే ఉంటారు. ఎందుకంటే గత రెండేళ్ల నుంచి నామినేటెడ్ పదవుల విషయంలోనూ, నియోజకవర్గాల్లో తమను టీడీపీ నేతలు పట్టించుకోకపోవడం ఈ సైలెన్స్ కు ముఖ్యకారణమని చెప్పాలి. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై ప్రత్యర్థులు చేసే విమర్శలకు కూడా ఎవరూ పెద్దగా స్పందించడం లేదు. గతంలో సోషల్ మీడియాలోనూ, వివిధ వేదికల ద్వారా పవన్ కల్యాణ్ పై ఈగవాలినా స్పందించే వారు నేడు పెదవి విప్పడానికి సిద్ధపడటం లేదు.

**అధినేత పై విమర్శలను కూడా...**

ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ గమనించి ఉండవచ్చు. గమనించినా పట్టించుకోకపోయి ఉండవచ్చు. నిన్న కాక మొన్న కోనసీమ కొబ్బరి విషయంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు సీరియస్ గా స్పందించినా దానిని ఖండించడానికి మంత్రి నాదెండ్ల మనోహర్ మినహా మరొక నేత ముందుకు రాలేదు. అందులోనూ కోనసీమ నుంచి ఎవరూ ఖండించకపోవడం కూడా గమనించాల్సిన విషయం. ఇక సోషల్ మీడియాలోనూ పవన్ కు అనుకూలంగా పెద్దగా పోస్టులు కనిపించడం లేదు. గతంలో ఇరగబడి పోస్టులు పెట్టి తమ అభిమాన నేతపై మాట పడనివ్వకుండా చేసిన వారు సయితం ఇప్పుడు చేతులు కట్టుకుని కూర్చుని ఉండటం డేంజర్ సిగ్నల్స్ అని చెప్పాలి.

**నోరు, చేయి కదపకుండా...**

2024 ఎన్నికలకు ముందు.. తర్వాత జనసేనలో పరిస్థితులు మారిపోయాయి. పవన్ కల్యాణ్ తో పాటు ఇద్దరు మంత్రులను పక్కన పెడితే దాదాపు పద్దెనిమిది మంది శాసనసభ్యులున్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. వారు కూడా నోరు మెదపడం లేదు. అలాగే కొందరు కరడు గట్టిన జనసేన క్యాడర్ గతంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా కనిపించేవారు. కానీ రెండేళ్ల నుంచి తమను పట్టించుకోకపోవడం, తమ గోడు వినేవారు పార్టీలో లేకపోవడంతో క్యాడర్ నుంచి లీడర్ల వరకూ ఒకరకమైన నైరాశ్యం అలుము కుంది. ఇప్పటికైనా ఈ సంకేతాలను పవన్ కల్యాణ్ గమనించి ఒకింత క్యాడర్ కు చేరువయ్యే కార్యక్రమాలను చేపట్టాలి. అలాగే వారికి భరోసా ఇచ్చేలా వారితో సమావేశమవ్వాలి. లేకుంటే వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయని జనసేన నేతలే ఆందోళన చెందుతున్నారు.

# వాజ్‌పేయి స్ఫూర్తితోనే మోదీ ప్రధానిగా ఎదిగారు

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్ఫూర్తిగా తీసుకునే ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని పాలిస్తున్నారని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. వాజ్‌పేయి వ్యక్తిత్వం, ఆలోచనా విధానం, పాలనా శైలి మోదీకి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. నెల్లూరులో జరిగిన 'అటల్ మోదీ సుపరిపాలన యాత్ర' సభలో ఆయన ప్రసంగించారు. వాజ్‌పేయిని అత్యంత దగ్గరగా చూసిన వ్యక్తిగా ఆయన గొప్పతనాన్ని అర్థంచేసుకున్నానని సత్యకుమార్ చెప్పారు. 63 ఏళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్నా, బీజేపీ కేవలం రెండు సీట్లు గెలిచినప్పుడు కూడా ఆయన మనోస్థైర్యం కోల్పోలేదని గుర్తుచేశారు. "అపజయాన్ని అంగీకరించను, కాలం రాసిన రాతను మారుస్తా" అంటూ కవిత్వం ద్వారా ఆయన చూపిన ఆత్మవిశ్వాసమే బీజేపీకి కొత్త మార్గం వేసిందని తెలిపారు.

వాజ్‌పేయి వేసిన బాటలోనే నరేంద్ర మోదీ వంటి ఎందరో నేతలు ఎదిగారని, ఆయన స్ఫూర్తితోనే మోదీ దేశ ప్రధాని అయ్యారని సత్యకుమార్ కొనియాడారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లోనూ ప్రగతి సాధిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక విషయాన్ని వెల్లడించారు. త్వరలోనే విశాఖపట్నం, అమరావతిలో మెట్రో రైలు ప్రాజెక్టులు రానున్నాయని మంత్రి ప్రకటించారు. రక్షణ, వ్యవసాయ రంగాల్లో వాజ్‌పేయి నాటిన విత్తనాలే నేడు ఫలాలు ఇస్తున్నాయని చెప్పారు. పాకిస్థాన్‌కు స్నేహహస్తం అందించినా కుట్రలు ఆపకపోవడంతో సమరానికి సిద్ధమై బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. గడచిన 11 ఏళ్ల మోదీ పాలనలో దేశంలో ఒక్క పెద్ద ఉగ్రదాడి కూడా జరగలేదని, సర్జికల్ స్ట్రైక్స్‌తో భారత్ తన సత్తా చాటిందని తెలిపారు.

# ఇండిగో గందరగోళంపై పిల్...
# విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో ఇటీవల నెలకొన్న తీవ్ర అంతరాయాలు, విమానాల రద్దుపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) విచారించేందుకు సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. ఈ అంశంపై ఇప్పటికే ఢిల్లీ హైకోర్టులో విచారణ జరుగుతున్నందున, అక్కడే తమ వాదనలు వినిపించాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిల్‌ను విచారించింది. న్యాయవాది నరేంద్ర మిశ్రా స్వయంగా ఈ పిల్‌ను దాఖలు చేశారు. ఇదే అంశంపై ఢిల్లీ హైకోర్టులో విచారణ కొనసాగుతోందని, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసిందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, ఒకే అంశంపై రెండు చోట్ల సమాంతర విచారణలు అవసరం లేదని పేర్కొంది. పిటిషనర్ తన వాదనలను ఢిల్లీ హైకోర్టులో వినిపించేందుకు అనుమతించాలని ఉన్నత న్యాయస్థానాన్ని కోరింది. ఇటీవల ఇండిగో విమానాలు భారీ సంఖ్యలో రద్దు కావడం, ఆలస్యం అవ్వడంతో ప్రధాన విమానాశ్రయాల్లో 'మానవతా సంక్షోభం' తలెత్తిందని పిటిషనర్ తన పిల్‌లో ఆరోపించారు. వృద్ధులు, చిన్నారులతో సహా వేలాది మంది ప్రయాణికులు ఆహారం, నీళ్లు, సరైన వసతులు లేకుండా గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగంలోని

ఆర్టికల్ 21 (జీవించే హక్కు)కు భంగం కలిగించడమేనని వాదించారు. మరోవైపు ఈ అంశంపై విచారణ జరుపుతున్న ఢిల్లీ హైకోర్టు, లక్షలాది మంది ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసేలా పరిస్థితిని ఎందుకు దిగజార్చారని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఈ కేసు తదుపరి విచారణను జనవరి 22కి వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. తమ కార్యకలాపాలు క్రమంగా సాధారణ స్థితికి వస్తున్నాయని, ఈ నెల 12న 2,050 విమానాలు నడపగా కేవలం రెండు మాత్రమే రద్దయ్యాయని ఇండిగో ప్రకటించింది.

# ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ...

- మొదటి పేజి తరువాయి

ఈ బృహత్ కార్యక్రమానికి కేంద్రం సహాయం అందించాలని కోరారు. అలాగే రాష్ట్రంలోని యువ పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఐటీ శాఖ పరిధిలోని '%వీవక్%' స్టార్టప్ హబ్' ద్వారా మద్దతు అందించాలని కోరారు. ఇదే హబ్‌లో యానిమేషన్, ఏఆర్/వీఆర్ వంటి అత్యాధునిక టెక్నాలజీస్ కోసం ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కూడా సహకరించాలని విన్నవించారు.

ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణను వేగవంతం చేసేందుకు మద్దతివ్వాలని కోరారు. ఈ భేటీలో లోకేశ్ వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు కూడా ఉన్నారు.

# తిరిగి వస్తా... భారత అభిమానులకు మెస్సీ హామీ... ముగిసిన గోట్ టూర్

ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటన ఘనంగా ముగిసింది. తన 'గోట్ ఇండియా టూర్'లో భాగంగా సోమవారం మెస్సీ చివరిగా ఢిల్లీలో సందడి చేశాడు. రాజధానిలోని అరుణ్ జైట్లీ స్టేడియం ఫుట్‌బాల్ అభిమానులతో కిక్కిరిసిపోయింది. అర్జెంటీనా జెర్సీలు, మెస్సీ ఫొటోలతో స్టేడియం మొత్తం నీలి సముద్రాన్ని తలపించింది. అభిమానుల కేరింతల మధ్య మెస్సీ తన పర్యటనకు మధురమైన ముగింపు పలికాడు. వాతావరణం అనుకూలించకపోవడంతో సోమవారం మధ్యాహ్నం నాటికి మెస్సీ ఢిల్లీకి చేరుకున్నాడు. లీలా ప్యాలెస్ హోటల్‌లో బస చేసిన అనంతరం నేరుగా అరుణ్ జైట్లీ స్టేడియానికి బయలుదేరాడు. అప్పటికే వేలాది మంది అభిమానులు తమ ఆరాధ్య ఆటగాడి కోసం ఎదురుచూస్తున్నారు. సెలబ్రిటీ మెస్సీ ఆల్ స్టార్స్, మినర్వా మెస్సీ ఆల్ స్టార్స్ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగినా, అందరి దృష్టి మెస్సీ కోసమే నిరీక్షించింది. ఈ మ్యాచ్‌లో మినర్వా అకాడమీ యువ ఆటగాళ్లు 6-0 తేడాతో సెలబ్రిటీ జట్టుపై ఘన విజయం సాధించారు. అభిమానుల నిరీక్షణ ఫలించింది. లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్‌తో కలిసి మెస్సీ మైదానంలోకి అడుగుపెట్టగానే స్టేడియం మొత్తం దద్దరిల్లింది. దాదాపు అరగంట పాటు మైదానంలో గడిపిన మెస్సీ, యువ ఆటగాళ్లతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడాడు. అభిమానులతో ఫొటోలు దిగుతూ, బంతులను స్టాండ్స్‌లోకి కిక్ కొడుతూ వారిని ఉత్సాహపరిచాడు. ఈ కార్యక్రమంలో భారత ఫుట్‌బాల్ మాజీ కెప్టెన్ బైచుంగ్ భుటియా కూడా పాల్గొన్నాడు. అనంతరం మెస్సీ ఐసీసీ ఛైర్మన్ జై షా, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, డీడీసీఏ అధ్యక్షుడు రోహన్ జైట్లీలను కలిశాడు. ఈ సందర్భంగా జై షా భారత క్రికెట్ జట్టు జెర్సీని, ప్రత్యేకంగా సంతకం చేసిన బ్యాట్‌ను మెస్సీకి బహూకరించారు. రాబోయే టీ20 ప్రపంచకప్‌కు సంబంధించిన టికెట్‌ను కూడా అందజేశారు. చివరగా అభిమానులను ఉద్దేశించి మెస్సీ మాట్లాడాడు. "ఈ కొన్ని రోజులుగా భారత్‌లో మీరు

చూపించిన ప్రేమకు ధన్యవాదాలు. ఇది మాకు ఒక అద్భుతమైన అనుభవం. ఈ పర్యటన చాలా తక్కువ సమయం జరిగినా, మీ ప్రేమను ప్రత్యక్షంగా చూడటం నమ్మశక్యంగా లేదు. తప్పకుండా ఏదో ఒక రోజు తిరిగి వస్తాం. బహుశా ఒక మ్యాచ్ ఆడటానికి లేదా మరో సందర్భంలోనైనా సరే, మళ్లీ వస్తాం" అంటూ అభిమానులకు హామీ ఇచ్చాడు. ప్రయాణంలో ఆలస్యం కారణంగా మెస్సీ స్టేడియంలో తక్కువ సమయం గడిపినప్పటికీ, ఆ కొద్దిసేపటికే అభిమానులను ఆనందంలో ముంచెత్తి తన పర్యటనను చిరస్మరణీయం చేశాడు.

# ఢిల్లీని కమ్మేసిన దట్టమైన పొగమంచు..
# 100 విమానాల రద్దు

- మొదటి పేజి తరువాయి

రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) ప్రకారం, ఇవాళ ఉదయం 6 గంటలకు ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 456గా నమోదైంది. ఇది ఈ సీజన్‌లోనే రెండో అత్యంత గరిష్ఠ స్థాయి. ఆదివారం ఏక్యూఐ 461గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అక్షర్‌ధామ్ వద్ద ఏక్యూఐ 493గా, బారాఖంబా రోడ్డులో 474గా నమోదైంది. కాలుష్యం కారణంగా ఏర్పడిన పొగమంచుతో ఢిల్లీ విమానాశ్రయంలో సుమారు 100 విమానాలు రద్దు కాగా, 300కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు 90కి పైగా రైళ్లు 6 నుంచి 7 గంటల పాటు ఆలస్యంగా నడుస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్, ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి సంస్థలు ప్రయాణికులకు ప్రత్యేక సూచనలు జారీ చేశాయి. ప్రయాణానికి ముందు తమ విమాన సర్వీసుల వివరాలు తెలుసుకోవాలని కోరాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్ఏపీ) కింద అత్యంత కఠినమైన స్టేజ్-IV ఆంక్షలను అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో అన్ని రకాల నిర్మాణ, కూల్చివేత పనులపై నిషేధం విధించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో

50 శాతం సిబ్బందికి వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలు జారీ అయ్యాయి. 10వ తరగతి మినహా మిగిలిన తరగతులకు హైబ్రిడ్ విధానంలో క్లాసులు నిర్వహించాలని పాఠశాలలను ఆదేశించారు. మరోవైపు భారత వాతావరణ శాఖ (IMD) ఢిల్లీకి 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది.

# లోక్‌సభలో వైసీపీపై విమర్శల వర్షం కురిపించిన కేశినేని చిన్ని

- మొదటి పేజి తరువాయి

కోసం రూ.500 కోట్లతో రాజభవనం నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని శివనాథ్ ఆరోపించారు. ఆ డబ్బుతో రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు నిర్మించి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

అలాగే, రాష్ట్రానికి సంబంధించిన ఇతర కీలక అంశాలను కూడా ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. దక్షిణ భారతదేశంలో మెట్రో రైలు లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గుర్తుచేశారు. విజయవాడ, విశాఖ నగరాలకు మెట్రో ప్రాజెక్టులు ప్రాంతీయ అభివృద్ధికి అత్యవసరమని, 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు ఇవి దోహదపడతాయని తెలిపారు. యూరియా సబ్సిడీ కోసం కేంద్రం రూ.31,000 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తూ, ఏపీలో యూరియా సంక్షోభాన్ని పరిష్కరించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో దేశం 8.2 శాతం జీడీపీ వృద్ధి రేటును సాధించిందని కేశినేని శివనాథ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# రఘురామ కేసు: విచారణకు హాజరైన ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్

- మొదటి పేజి తరువాయి

అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నారు. విజయనగరం ఎస్పీ దామోదర్ ఈ కేసులో విచారణాధికారిగా వ్యవహరిస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలోనే సునీల్ కుమార్ విచారణ కొనసాగుతోంది. తొలుత డిసెంబర్ 4న విచారణకు రావాలని గత నెల 26న అధికారులు సునీల్ కుమార్‌కు తొలిసారి నోటీసులు జారీ చేశారు. అయితే, కుటుంబ సభ్యుల అనారోగ్య కారణాల రీత్యా తనకు గడువు కావాలని ఆయన కోరారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న అధికారులు, డిసెంబర్ 15న తప్పనిసరిగా హాజరుకావాలని ఈ నెల 6న రెండోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సునీల్ కుమార్ ఇవాళ గుంటూరు సీసీఎస్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి విచారణకు హాజరయ్యారు.

## ఏపీలో హార్ట్‌ఫుల్‌నెస్ విస్తరణ..
## దాజీతో సమాలోచనలు జరిపిన సీఎం

- మొదటి పేజి తరువాయిఈ భేటీలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విషయంపై చంద్రబాబు దాజీతో సమాలోచనలు జరిపారు. కన్హా శాంతి వనంలో హార్ట్‌ఫుల్‌నెస్ చేపడుతున్న కార్యక్రమాల గురించి దాజీ సీఎంకు వివరించారు. ప్రకృతి పరిరక్షణ, పర్యావరణం, సుస్థిర వ్యవసాయం, ధ్యానం, యోగా శిక్షణ వంటి అంశాలపై జరుగుతున్న కృషిని ఆయన చంద్రబాబుకు తెలిపారు. శాంతి వనంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

శంషాబాద్ విమానాశ్రయానికి సమీపంలో 1400 ఎకరాల విస్తీర్ణంలో శ్రీరామచంద్ర మిషన్ ఈ శాంతి వనాన్ని అభివృద్ధి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్‌గా ఇది గుర్తింపు పొందింది. 8 లక్షలకు పైగా వృక్ష జాతులతో జీవవైవిధ్య కేంద్రంగా పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఇక్కడి హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ లీడర్‌షిప్ ద్వారా 'కౌశలం' పేరుతో యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు.

# పోలీసులతో వైసీపీ నేత సీదిరి అప్పలరాజు వాగ్వాదం



రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ వైసీపీ చేపట్టిన కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. శ్రీకాకుళం జిల్లాలో మాజీ మంత్రి, వైసీపీ నేత సీదిరి అప్పలరాజుకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ ఘటనతో 'కోటి సంతకాల' కార్యక్రమం రసాభాసగా మారింది. వివరాల్లోకి వెళితే.. పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ శ్రీకాకుళంలో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు మాజీ మంత్రి అప్పలరాజు పలాస నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీ వజ్రపుకొత్తూరు మండలం బెండి గేట్ వద్దకు చేరుకోగానే జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, మాజీ మంత్రి అప్పలరాజుకు మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఒకరిపై ఒకరు తీవ్ర స్వరంతో మాట్లాడుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు అడ్డుకోవడం ఏమిటని అప్పలరాజు ప్రశ్నించారు. ఈ వాగ్వాదంతో 'కోటి సంతకాల' కార్యక్రమం కొంతసేపు నిలిచిపోయింది.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
శ్రీ పొట్టి శ్రీరాములు
తిరుపతి | నెల్లూరు | చిత్తూరు

### వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా

## నియమతులైన మహమ్మద్ షఫీ కి ఘనంగా సన్మానం




శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్ 15 :వరల్డ్ హ్యూమన్ రైట్స్ కన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ ఆధ్వర్యంలో అద్దక్షతన శ్రీకాహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమతులైన మొహమ్మద్ షఫీ ఘనంగా సన్మానించడం జరిగిన ఈకార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర ఇంచార్జ్ అక్రమ్ అమిన్ సిటీ ముఖ్య కార్యదర్శి పెన్ పవర్ దినపత్రిక భాష సిటీ ప్రెసిడెంట్ పఠాన్ కరిముల్లా,దస్తగిరి, ముబారక్గారు సర్దార్ పాల్గొనడం.

# రైతన్నకు తోడుగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం

### -బిసి విభాగం,తెలుగుదేశం పార్టీ

శ్రీకాళహస్తి , పెన్ పవర్, డిసెంబర్ 15 :

రైతు సంతోషమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ సంతోషంగా తలచిన చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, అన్నదాత కుటుంబాల్లో చిరు నవ్వులు చిందించేలా ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతన్నకు తోడుగా నిలిచిందని తెలుగుదేశం పార్టీ,బిసి విభాగం నాయకులు కొనియాడారు.శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్గా నూతనంగా పదవీ ప్రమాణం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకుడు రంగినేని చెంచయ్య నాయుడును సోమవారం తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో బిసిల ఆరాధ్య దైవం పూలే దంపతుల చిత్రపటాన్ని అందించి, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.మధ్యవర్తుల దోపిడీ నుండి రైతులను కాపాడి, తమ ఉత్పత్తులకు సరైన ధర వచ్చేలా చూడటం, మార్కెట్ యార్డులలో (మండిస్) బహిరంగ వేలం పాటల ద్వారా ధరలను నిర్ణయించడం వంటి రైతు అనుకూల విధానాల అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.ధరల పోకడలు,మార్కెట్ పరిస్థితులపై రైతులకు సమాచారం అందించడం,ఈ- ఎన్ ఏ ఎం వంటి వేదికలతో



అనుసంధానం చేయడానికి కృషి చేయాలని కోరారు.రైతుల పంట ఉత్పత్తుల నాణ్యతను కాపాడటానికి నిల్వ, గిడ్డంగుల సేవలను సులభతరం చేయటానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం మార్కెట్ యార్డులు, గిడ్డంగులు, నిల్వ సౌకర్యాలు, నాణ్యత పరీక్షా కేంద్రాలు వంటివి ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని చెంచయ్య నాయుడును కోరారరైతులకు ఇచ్చిన మాటను నెరవేర్చే విధంగా రెండు విడతల్లో రూ.14,000 రైతుల ఖాతా లోకి కూటమి ప్రభుత్వం వేసిందని తెలిపారు. "పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం" కింద మొదటి విడతలో భాగంగా రూ.3,174 కోట్లు,రెండో విడతలో భాగంగా రూ.3,135 కోట్లు మొత్తంగా రూ.6,310 కోట్లు అన్నదాతల ఖాతాల్లో జమ చేసి కష్టకాలంలో అన్నదాతల కుటుంబాలకు అండగా ఉంటూ నిత్యం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, రైతును రాజును చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని కొనియాడారురిజర్వ్బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన 2024-25 ఆర్థిక సంవత్సర గణాంకాల ప్రకారం... ఉద్యాన రంగంలో 193 లక్షల టన్నుల పండ్ల ఉత్పత్తి చేస్తూ దేశంలో మొదటి స్థానం దక్కించుకున్న ఏపీ... 51.58 లక్షల టన్నుల చేపల ఉత్పత్తితో ఆక్వా రంగంలోనూ మొదటి స్థానంలో నిలిచింది. ఆయా రంగాలకు చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం వల్లే ఇది సాధ్యమయ్యిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, క్లస్టర్ ఇన్ఛార్జి పేట బాలాజీ రెడ్డి,బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు దొరైరాజ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్తిరుపతి పార్లమెంటు నాయకులు సంజాకుల మురళీకృష్ణ, కృష్ణమూర్తిసయ్యద్ చాంద్ బాషా,భాస్కర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మంగలి కట్ట 'జగనన్న కాలనీ'లో సమస్యల పరిష్కారానికి ప్రశాంత సూచనలు

### కాలనీ త్రాగునీటి సమస్యకు త్వరలోనే చెక్.. ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు గుత్తా హామీ

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 15.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "ప్రశాంతమ్మ పాలనలో ప్రజా సమస్యల పరిష్కారం" కార్యక్రమాన్ని బుచ్చి నగరం 18వ వార్డులో చైర్ పర్సన్ మోర్ల సుప్రజ ఆధ్వర్యంలో, టౌన్ కన్వీనర్ గుత్తా శ్రీనివాసులు నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డు ప్రజల నుంచి పలు వినతులు స్వీకరించారు.టౌన్ కన్వీనర్ గుత్తా శ్రీనివాసులు మాట్లాడుతూ, "ప్రజల కోసం పాలకులం కాదని, సేవకులమని" అన్నారు. జగనన్న కాలనీలో వర్షాకాలంలో ఎదురైన నీటి ముంపు, తాగునీటి కొరత, పారిశుద్ధ్య సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కారాలు సాధించామని తెలిపారు. చీకటిలో మగ్గిన వీధులలో వీధిదీపాలు ఏర్పాటు చేసి వెలుగులు నింపామని పేర్కొన్నారు.వర్షాకాలంలో మునిగిన రహదారులను మునిసిపల్



అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవడంలో విజయవంతమయ్యామని, త్రాగునీటి కొరతను తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా శుభ్రమైన నీరు అందించామని తెలిపారు. అంతేకాకుండా, వర్షాల సమయంలో 100కు పైగా కుటుంబాలకు త్రాగునీరు, ఆహారం అందించి ప్రజల అభినందనలు పొందామని వివరించారు."సమస్య ఉందంటే కాకితో కబురంపిన వాలిపోతాం%% ప్రజల పిలుపే మాకు ఆజ్ఞ" అన్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆలోచనలను మార్గదర్శకంగా తీసుకొని ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు. మౌలిక వసతులను అందించడానికి సైనికుల్లా శ్రమిస్తామని, త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భరోసా ఇచ్చారు.జగనన్న కాలనీ వాసులు మాట్లాడుతూ, "మా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్న వార్డు ఇన్చార్జి దొడ్ల కోదండయ్య, టౌన్ కన్వీనర్ గుత్తా శ్రీనివాసులు

### అమ్మరజీవి ఆశయాలు

## అందరికి ఆదర్శనియం.

**-పొట్టి శ్రీరాములు త్యాగం వల్ల ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధ్యమైంది.**
**-నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్.**



నాయుడుపేట, పెన్ పవర్, డిసెంబర్ 15

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని 73వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి జనసేన పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు.సోమవారం నాయుడుపేట పట్టణంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పూలమాలలో వేసి ఘన నివాళు లర్పించారఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములను స్మరించుకుంటూ ఈరోజునాయుడుపేట బస్టాండ్ వద్ద ఉన్నటువంటి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు.పొట్టి శ్రీరాములు నెల్లూరు వాసి కావడంతో పాటు ఆంధ్ర రాష్ట్ర ఏర్పడడంలో ప్రముఖ పాత్ర పోషించినటువంటి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తించి నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా పేరు పెట్టడం జరిగిందన్నారు. తెలుగు ప్రజల స్వాభిమానానికి ప్రత్యేకంగా నిలిచిన శ్రీపొట్టి శ్రీరాములు త్యాగం వల్లనే ప్రత్యేక ఆంధ్రా రాష్ట్రం సాధ్యమైందిని, ఆయన చేపట్టిన నిరాహార దీక్ష దేశ రాజకీయ చరిత్రలో ఒక అమ్మాయిలు రాయిగా నిలిచిందన్నారు.నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ప్రజల కోసం త్యాగం చేయడమే నిజమైన దేశభక్తి అని ఆయన చాటి చెప్పారని,ఆయన ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జనసేన సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జి మరియు నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పిలుపునిచ్చారు..జనసేన నాయకులు అట్ల కృష్ణ రావు,బాలు శెట్టి,కుంపటి శ్రీనివాసులు,జ్యోతీష్, వీరమహిళలు రోహిణి,హేమ, సల్మా.తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలోకలెక్టర్.

నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 15.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిబంధనలకు లోబడుతూనే మానవత్వంతో కూడిన పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారసోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డి ఆర్ ఓ విజయ్ కుమార్, డిపిఓ వసుమతి జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి తదితరులు అర్జీలు స్వీకరించారఅమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకు ఘన నిఎతొలుత అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఇతర అధికారులతో కలసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్యాగనిరతికి అసలైన నిర్వచనం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వారి జీవితమని అన్నారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొనటమే కాకుండా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అద్యుడైన అమరజీవి జీవితాన్ని నేటి యువత తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారుపి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యత చూపాజిల్లా నలుమూలల నుండి వారి సమస్యల పరిష్కారం కొరకు ఎంతో వ్యయ ప్రయాసల కొనర్చి ర్జీదారులు వస్తుంటారని, అటువంటి వారి సమస్యల




పట్ల నిబంధనలు పాటిస్తూనే మానవత్వంతో కూడిన నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చడం పై వివిధ ప్రజా సంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అందించిన వినతిపత్రం ను ప్రభుత్వానికి అందచేస్తానని జిల్లా కలెక్టర్ వారికి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు


### హిందూ స్మశాన వాటిక నూతనంగా

## కైలాస భూమి శంకుస్థాపన



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 15.:బుచ్చి. మున్సిపాలిటీలోని 12వ వార్డు నందు గల హిందూ స్మశాన వాటికకు అనుసంధానంగా, నూతనంగా నిర్మించనున్న శుభ స్వీకరణ భవనము (కైలాస భూమి) శంకుస్థాపన కార్యక్రమంలోనూ, శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ లోని చెన్నూరు రోడ్డులో ఉన్నటువంటి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన కార్యక్రమంలోనూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలసి పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## బృందావనం రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్,15 :శ్రీకాళహస్తి పట్టణానికి అతి సమీపమున(హైవే దగ్గర) నూతనంగా ఏర్పాటు చేసినటువంటి బృందావనం (రూఫ్ టాప్) రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని దేవాలయ నిర్మాణానికి భూమి హద్దులు చూపండి

### జిల్లా కలెక్టర్ను కోరిన శ్రీలంక కాలనీ వాసులు

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 15,:శ్రీరాముని దేవాలయ నిర్మాణానికి భూమి హద్దులు చూపాలని గంగవరం మండల కేంద్రంలోని శ్రీలంక కాలనీ వాసులు సోమవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.గంగవరం రెవిన్యూ సర్వే నంబర్ 314లో గల 3.50,1-2 ఎకరములు స్థలమును మాకు కేటా యించి ఉన్నారని,అందులో శ్రీరాముని ఆలయం నిర్మించుకోవ డానికి టిటిడి దేవస్థానం గంగవరం శ్రీలంక కాలనీ గ్రామస్తులకు సదరు దేవాలయం నిర్మించుటకు టిటిడి దేవస్థానం నిర్వాహకులు ఉత్తర్వులు జారీచేశారని,కానీ ఇక్కడ కొందరు స్థానికులు మా గ్రామస్తుల పెద్దలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ దౌర్జన్యం చేశారని, సదరు స్థలం వారిదని కబ్జా చేయుటకు ప్రయత్నిస్తున్నారని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.కావున ఈ సర్వే నంబర్ 314 గల 3.50 1-2 ఎకరముల స్థలాన్ని వెంటనే సర్వే చేసి హద్దులు చెప్పవలసిందిగా జిల్లా కలెక్టర్ను కాలనీ వాసులు కోరారు.అందుకు స్పందించిన కలెక్టర్ ఆ స్థలాన్ని పరిశీలించి, చర్యలు తీసుకోవాలని గంగవరం మండల తాసిల్దార్ రేఖా ను ఆదేశించారు.



ఆక్రమణపై అధికారులకు ఫిర్యాదు

కాగా ఇదే సర్వే నెంబరులో ఉన్న అంబేద్కర్ భవన్ స్థలాన్ని శ్రీలంక కాలనీ వాసులే ఆక్రమించారని, పలమనేరు మరియు గంగవరం మండలాలకు చెందిన కొంతమంది దళితసంఘాల నాయకులు ఈనెల 10వతేదీ గంగవరం తహసీల్దార్ మరియు పలమనేరు ఆర్డీవో లకు వినతిపత్రం అందజేశారు.కాగా ఈసమస్యపై రెవెన్యూ శాఖ అధికారులు ఎటువంటి నిర్ణయం తీసుకొంటారో చూడాలి.

## శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానం హుండీ



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 15,పట్టణంలోని ప్రసిద్ధ శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు సోమవారం జరిగింది.సుమారు నాలుగు నెలలకు సంబంధించి ఈ హుండీ లెక్కింపు నందు మూడు లక్షల,569 రూపాయలు వచ్చింది. అలాగే హుండీ లెక్కింపులో ఏడు గ్రాముల బంగారు,162 గ్రాములు వెండి కూడా వచ్చింది.ఇందులో దేవస్థానం అర్చకులు, పాలకమండలి చైర్మన్ మరియు సభ్యులు స్వామివారి భక్తాదులు పాల్గొన్నారు.హుండీ లెక్కింపు పర్యవేక్షణలో మదనపల్లి డివిజన్ తనిఖీదారు శశికుమార్, దేవస్థానం కార్య నిర్వహనాధికారి కమలాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నో హెల్మెట్ - నో పెట్రోల్ అమలు

## హెల్మెట్ అవగాహనకు 700 బైకులతో ఘన ర్యాలీ.

తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 15 హెల్మెట్ ధరించండి.. హెల్మెట్ ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారుడి బాధ్యత :- జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్, ఐఏఎస్. హెల్మెట్ ధరించండి %-% జీవితం కాపాడుకోండి:- జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. మీ ప్రాణం%ా% మీ కుటుంబానికి అమూల్యమైనదినో హెల్మెట్ %-% నో పెట్రోల్ అమలుహెల్మెట్ అవగాహనకు 700 బైకులతో ఘన ర్యాలీ. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా జిల్లావ్యాప్తంగా.. నో హెల్మెట్ %-% నో పెట్రోల్.. నిబంధనను కఠినంగా అమలు చేస్తూ, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తోందిఈ క్రమంలో ఈరోజు ఉదయం 10.00 గంటలకు, తిరుపతి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రకాశం రోడ్డులోని జిల్లా ఎస్పీ కార్యాలయం వరకు హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో సుమారు 700 ద్విచక్ర వాహనాలు పాల్గొని ప్రజలకు బలమైన సందేశాన్ని



అందించాయిఈ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్రీ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్., గారు మరియు జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు స్వయంగా బైక్ నడపగా, జిల్లా కలెక్టర్ గారు హెల్మెట్ ధరించి వెనుక కూర్చుని ర్యాలీలో పాల్గొనడం ద్వారా ప్రజలకు ఆదర్శంగా నిలిచారుజిల్లా కలెక్టర్ శ్రీ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్., గారు మాట్లాడుతూ, నేటి యువత వేగం, నిర్లక్ష్యం కారణంగా ద్విచక్ర వాహన ప్రమాదాల్లో ప్రాణ నష్టం అధికంగా జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల తీవ్రమైన ప్రమాదాల్లోనూ ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. హెల్మెట్ చట్ట భయంతో కాదు కుటుంబ భవిష్యత్తు కోసం ధరించాలి అని స్పష్టం చేశారు. మీ ఒక్క నిర్లక్ష్య నిర్ణయం మీ తల్లిదండ్రుల కన్నీళ్లకు కారణం కావచ్చు. మీ ఒక్క మంచి నిర్ణయం వారి జీవితానికే భరోసా అవుతుంది అని యువతను ఉద్దేశించి భావోద్వేగంగా పిలుపునిచ్చారు. ప్రతి యువకుడు తన స్నేహితులకు కూడా హెల్మెట్ ప్రాధాన్యతను తెలియజేస్తూ ఆదర్శంగా నిలవాలని సూచించారుజిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం పోలీసుల కోసం కాదని, అది పూర్తిగా మీ ప్రాణాల రక్షణ కోసమేనని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్న వారిలో అత్యధికంగా 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువతే ఉంటున్నారని, వీరిలో చాలామంది హెల్మెట్ లేకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారహెల్మెట్ ఒక భారంలా అనిపించవచ్చు.. కానీ అదే మీ జీవితానికి రక్షణ కవచం అని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ %×ూ×% మార్కు ఉన్న హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని, వాహనంపై వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టంగా చెప్పారుపోలీసుల లక్ష్యం జరిమానాలు విధించడం కాదని, రోడ్డు ప్రమాదాలను నివారించడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. సోషల్ మీడియా రీల్స్, వీడియోల కోసం నిర్లక్ష్యంగా బైక్ నడపకుండా యువత తమ జీవిత విలువను గుర్తించాలన్నారు. మీ స్నేహితుడు హెల్మెట్ లేకుండా బైక్ ఎక్కితే అతడిని ఆపడం %-% అదే నిజమైన స్నేహం అని పేర్కొన్నారుఈ బైక్ ర్యాలీ పోలీస్ పరేడ్ గ్రౌండ్ అన్నమయ్య సర్కిల్, ఎం.ఆర్.పల్లి సర్కిల్, బాలాజీ కాలనీ మీదుగా సాగి, ప్రకాశం రోడ్డులోని జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద ముగిసిందిర్యాలీ మార్గమంతా ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో స్పందిస్తూ హెల్మెట్ అవగాహన సందేశాలను స్వీకరించారుఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ రవి మనోహర్ ఆచారి (శాంతి భద్రతలు) గారు,శ్రీ నాగభూషణం (క్రైమ్) శ్రీ శ్రీనివాసులు ఏఆర్) గారు,డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది, శాంతి భద్రతల విభాగం మరియు ఇతర విభాగాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి - ఎంపీ గురుమూర్తి

తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 15 :రాష్ట్రంలోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశారని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి అన్నారు. పార్లమెంటు ఆవరణలో వైసీపీ ఎంపీలు మెడికల్ కాలేజీల ఉద్యమ చిత్రాలను చూపుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్లమెంటరీ పార్టీ లీడర్ వైవి సుబ్బారెడ్డి, లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, ఎంపీలు వైఎస్ అవినాష్ రెడ్డి, మద్దిల గురుమూర్తి, అయోధ్యా రామిరెడ్డి, గుమ్మా తనూజా రాణి పాల్గొన్నారు. అనంతరం ఎంపీ గురుమూర్తి మాట్లాడాతూ ప్రతి మెడికల్ కాలేజీకి అనుబంధంగా 500 పడకల ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ విభాగాలు, పారామెడికల్ కోర్సులు కూడా ప్రారంభించేలా సమగ్రంగా మౌలిక వసతులు కల్పించారని తెలిపారు. కోవిడ్ వంటి అత్యవసర పరిస్థితుల్లో కూడా జిల్లా స్థాయిలోనే ప్రజలకు వైద్యం అందించాలనే గొప్ప లక్ష్యంతో ఈ కాలేజీలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారఅయితే



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజల ఆరోగ్యాన్ని పక్కన పెట్టి లాభార్జనే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని ఎంపీ గురుమూర్తి విమర్శించారు. ప్రజల పన్నుల డబ్బులతో నిర్మించిన కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే విధానాన్ని ప్రజలు ఎప్పటికీ అంగీకరించరన్నారఈ నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల ఉద్యమం చేపట్టామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున సంతకాలు చేసి, భారీ ర్యాలీలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించారని చెప్పారుఈ నెల 18వ తేదీన తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ ని కలిసి ప్రజలు పెద్ద ఎత్తున చేసిన సంతకాలు అందజేస్తారని ఎంపీ గురుమూర్తి తెలిపారు. అలాగే ఇప్పటికే పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి గారిని కలిసి ఈ అంశాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లి, ప్రైవేటీకరణ చర్యలను ఆపాలని కోరినట్లు వెల్లడించారప్రజల ఆరోగ్యం, వైద్య విద్య భవిష్యత్తు కోసం ప్రతి స్థాయిలో పోరాడుతున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజల పక్షాన ఈ పోరాటం కొనసాగుతుందని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి స్పష్టం చేశారు

## జీవన జ్యోతి భీమా యోజన పథకం ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



శ్రీ కాళహస్తి, పెన్ పవర్, డిసెంబర్, 15 :కేంద్రప్రభుత్వం, భీమాసంస్థలు ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు వారి భవితకు, ఆర్థికభద్రతకు ఎంతగానో దోహదపడుతున్నాయి. ప్రజలు ఆయా భీమాపథకాలను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో ఆర్థికప్రయోజనాలు ఉంటాయి అని పాపనాయుడుపేట ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ భార్గవ్ రెడ్డి పేర్కొన్నారు. ఏర్పేడు మండలం పాపనాయుడుపేట గ్రామంలో మురళి అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యం తో మరణించాడు. ఆ విషయం తెలుసుకున్న వీడ్స్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ సుప్రియ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ నకు తెలియపరిచి నామినీ అయినా అతను భార్య దివ్య కు 2లక్షల రూపాయలు వరకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం కింద వారికి చెక్ ఇచ్చి క్లెయిమ్ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో వీడ్స్ సి ఎఫ్ ఎల్ క్లస్టర్ కో -ఆర్డినేటర్ కే. చెంచయ్య, ఏర్పేడు సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ సుప్రియ డి. వినోద్ కుమార్, పాల్గొన్నారు.


## ఉచిత కంటి వైద్య శిబిరం



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,డిసెంబర్ ,15 :ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్,పానగల్ శాఖ ఆధ్వర్యంలో తిరుపతి అగర్వాల్ మెడికల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బ్రాంచ్ మేనేజర్ బి నరేష్ ప్రారంభించారు. బ్రాంచ్ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మన ఖాతాదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు యాజమాన్యానికి, అగర్వాల్ కంటి వైద్య హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 110 మంది ఖాతాదారులకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించి, అవసరమైన చికిత్సపై సూచనలు ఇచ్చారు. పలు కంటి సమస్యలను గుర్తించి ఖాతాదారులకు తగిన జాగ్రత్తలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి.నరేష్ మరియు సిబ్బంది ఎం.సోము, మల్లికార్జున్, చిట్టిబాబు, ప్రసాద్ కలిసి శిబిరాన్ని విజయవంతం గా నిర్వహించారు.

## జీవన జ్యోతి భీమా యోజన పథకం ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

శ్రీ కాళహస్తి, పెన్ పవర్, డిసెంబర్, 15 :కేంద్రప్రభుత్వం, భీమాసంస్థలు ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు వారి భవితకు, ఆర్థికభద్రతకు ఎంతగానో దోహదపడుతున్నాయి. ప్రజలు ఆయా భీమాపథకాలను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో ఆర్థికప్రయోజనాలు ఉంటాయి అని పాపనాయుడుపేట ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ భార్గవ్ రెడ్డి పేర్కొన్నారు. ఏర్పేడు మండలం పాపనాయుడుపేట గ్రామంలో మురళి అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యం తో మరణించాడు. ఆ విషయం తెలుసుకున్న వీడ్స్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ సుప్రియ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ నకు తెలియపరిచి నామినీ అయినా అతను భార్య దివ్య కు 2లక్షల రూపాయలు వరకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం కింద వారికి చెక్ ఇచ్చి క్లెయిమ్ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో వీడ్స్ సి ఎఫ్ ఎల్ క్లస్టర్ కో -ఆర్డినేటర్ కే. చెంచయ్య, ఏర్పేడు సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ సుప్రియ డి. వినోద్ కుమార్, పాల్గొన్నారు.



# పలమనేరు సర్కిల్ ఇన్స్పెక్టరుగా మోహన్ రెడ్డి



పలమనేరు, పెన్ పవర్, డిసెంబరు 15, పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్ నందు సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టరుగా కె. మోహన్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన సి.ఐ. మురళీ మోహన్ చిత్తూరు జిల్లా కేంద్రానికి గత వారంలో బదిలీపై వెళ్లారు. వారం రోజుల అనంతరం సోమవారం నూతన సి.ఐ.గా మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. కాగా ఆయన కొత్తగా పలమనేరు అర్బన్ పిఎస్ నందు రిపోర్ట్ చేసుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు తన నోటీసుకు వస్తే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో బాటు శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా, నేరానికి పాల్పడిన వ్యక్తులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## భారత్ గౌరవ అవార్డు

# అందుకున్న షేక్ మహమ్మద్ అబ్దుల్ కలాం

శ్రీకాళహస్తి, పెన్ పవర్, డిసెంబర్ 15 :మహారాష్ట్ర స్టేట్ ఔరంగాబాద్ జిల్లాలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అవార్డ్స్ ప్రధానోత్సవం నిర్వహించారు. అనారోగ్య కారణముగా అబ్దుల్ కలాం అక్కడే కి వెళ్లలేని పరిస్థితులలో ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ పట్టణ ఆఫీసుకు వచ్చి అవార్డు అందించడం జరిగినది. శ్రీకాళహస్తి నివాసి అబ్దుల్ కలాం మాట్లాడుతూ వారు చేసిన ప్రజాసేవ. మానవ హక్కుల పై పోరాటం. పేదవారికి అందించే సేవలను గుర్తించి ప్రపంచ మానవహక్కుల మండలి . ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ గారీ చేతుల మీదుగా అందించినట్లు తెలియజేశారు .కేవలం వారికి మాత్రమే కాదు శ్రీకాళహస్తి పట్టణానికే గర్వకారణం అని తెలియజేశారు. ప్రజాసేవకై ఎప్పుడు ఎవరికీ ఏ అవసరం ఉన్నా అందుబాటులో ఉంటారని ప్రజా సేవ కొరకు శ్రమిస్తారని భారత్ గౌరవ అవార్డు ప్రకటించిన జాతీయ




అధ్యక్షులు డాక్టర్ ఎం ఆర్ అన్సారీ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి విష్ణుకాంత్ ఆంధ్ర రాష్ట్ర ఇన్చార్జి షేక్ అక్రమ్ ఆమీన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## భారత మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాల



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 15.సందర్భంగా నెల్లూరు లో ఏర్పాటు చేసిన వాజ్ పేయి విగ్రహావిష్కరణ మరియు బారీ మోటార్ సైకిల్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు పాల్గొని ప్రసంగించారస్వర్ణ చతుర్భుజి రహదారులు, ఫోక్రాణ్ అణుబాంబు పరీక్షలు,రైతులకోసం కిసాన్ క్రెడిట్ కార్డు లు, గరీబ్ కల్యాణ్ యోజన లాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడని కొనియాడాంఈ కార్యక్రమంలో కూటమి మంత్తులు శాసనసభ్యులు భాజపా రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకసిరి. ఫణిరాజు,లీగల్ సెల్ కన్వీనర్ దాసరి.ప్రసాద్,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చేవూరు.వినయ్ నారాయణ,జొన్నవాడ దేవస్థాన బోర్డు మెంబర్ కీలుకుప్ప.శ్రీనివాస్ యాదవ్, మహిమలూరు .ప్రవీణ్‌కుమార్,సన్నపురెడ్డి. అంకిరెడ్డి,గెండి. పెంచలక్రిష్ణ,తాల్లపరెడ్డి. శివకుమార్‌ండ్డి,మహిమలూరు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలకు తరలి రండి



శ్రీకాళహస్తి , పెన్ పవర్ , డిసెంబర్ 15 :ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖలో జరిగే అఖిల భారత 18వ సిఐటియు మహాసభలకు కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున తరలి రావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య పిలుపునిచ్చారు. సిఐటియు అఖిల భారత మహాసభలకు సంఘీభావంగా సోమవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్, వేడాం ఆటో స్టాండ్, పుచ్చలపల్లి సుందరయ్య భవనం వద్ద ఎర్రజెండాలను ఎగురవేశారు. కార్పొరేట్ కు బానిసవుతున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకవసరమైన భవిష్యత్తు ప్రణాళికలను మహాసభల్లో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. నాయకులు దాసరి జనార్ధన్, గంధం మణి, కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి కాకాణి ఘనంగా నివాళులర్పించరు



నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 15.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి

# నాదెండ్ల ఎస్సైగా వెంకటేశ్వరరావు



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 15: నాదెండ్ల : నూతన ఎస్సై గా ఆర్. వెంకటేశ్వర రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గత ప్రభుత్వంలో గ్రామ సచివాలయ ఉద్యోగిగా ఎంపికై, యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ సహాయకులుగా పనిచేస్తూ, ఈ ప్రభుత్వంలో ఎస్సైగా ఎంపికయ్యారు. సత్తెనపల్లి రూరల్ పోలీసు స్టేషనులో పిఎస్సైగా పనిచేస్తున్న ఈయనకు తొలి నియామకం నాదెండ్ల పోలీసు స్టేషను అయింది. ఈ సందర్భంగా స్టేషను సిబ్బంది ఆయన ఘన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. పలువురు గ్రామ సచివాలయాల సిబ్బంది వెంకటేశ్వరరావును కలిసి అభినందనలు

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# పేదలకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**గ్రామీణ ప్రాంతాల్లోనూ పూర్తి స్థాయి మౌలిక వసతులు**

**రావినూతల, చందలూరుల్లో జూనియర్ కళాశాలలు**

**సోలార్ తో తగ్గనున్న విద్యుత్ వినియోగ భారం**

పెన్ పవర్, డిసెంబర్ 15, అద్దంకి: గ్రామాల్లోనూ పట్టణాలకు ధీటుగా పూర్తి స్థాయిలో మౌలిక వసతులు అభివృద్ధి కార్యక్రమాలు కల్పిస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నియోజకవర్గం లోని కొరిశపాడు మండలం, రావినూతల గ్రామంలో సోమవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం 1.30 కోట్ల రూపాయల తో నిర్మించిన అంతర్గత రహదారులు, వంతెనలు , సైడు కాలువలను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఆ తరువాత రావినూతల గ్రామంలోనే 20 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతగా తెలిపారు. నియోజకవర్గ పరిధిలో సుమారు 30 హెల్త్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఒక్కొక్కటీ 36 లక్షలరూపాయలతో నిర్మించే హెల్త్ సబ్ సెంటర్లతో నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు



జరుగుతుందన్నారు. సెంటర్ల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలను సంబంధిత తహశీల్దార్లు వెంటనే గుర్తించాలని ఆదేశించారు. ప్రైవేటు దాతలు స్థలాలు ఇవ్వడానికి సహకరించినట్లయితే ఆయా హెల్త్ సెంటర్లకు స్థల దాతల పేర్లను పెట్టాలని మంత్రి రవికుమార్ సూచించారు. నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం తన బాధ్యత అన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికే 21.50 కోట్లు నిధులు మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఐదు మండలాల పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి వెల్లడించారుసోలార్ వినియోగంతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం గణనీయంగా తగ్గుతుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గుజరాత్ రాష్ట్రం



సోలార్ వినియోగంతో ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. సూర్యఘర్ సోలార్ పథకం ద్వారా ఒక్కో వినియోగదారునికి 78 వేలు సబ్సిడీ అందిస్తున్నామన్నారు. మిగిలిన మొత్తాన్ని బ్యాంక్ రుణం ద్వారా ఐదారేళ్లలో తీర్చే వెసులుబాటు ఉందన్నారు. దేశవ్యాప్తంగా కోటి సోలార్ కనెక్షన్లను లక్ష్యంగా పెట్టుకుంటే, అందులో 25 లక్షల కనెక్షన్లను ఆంధ్రప్రదేశ్ కు మంజూరు చేసినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ఒక్కో నియోజకవర్గానికి 10 వేల సోలార్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ముందుగా 10, 20 మంది సోలార్ పెట్టుకుని దాని వల్ల ఉపయోగం ఉంటుందని భావిస్తేనే మిగిలిన వారు కూడా సోలార్ ను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో వచ్చే సోలార్ పథకాలను వినియోగించుకుంటే ప్రజలకే లాభమని మంత్రి తెలిపారు.

కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

విద్యార్థులు కష్టపడి చదివితేనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. యస్ ఆర్ ఆర్ ప్రాజెక్ట్స్, అసిస్ట్ సంస్థ సహకారంతో రావినూతల ఉన్నత పాఠశాలకు చెందిన 150 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉచితంగా సైకిళ్లను పంపిణి చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. గతంలో ఒక్కో టీచర్ రెండు, మూడు సబ్జెక్ట్ లను బోధించేవారన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ఒకేసారి 16,300 ఉపాధ్యాయులను డిఎస్సీ ద్వారా నియమించి నట్లు తెలిపారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణతా శాతం మరింత పెరిగే విధంగా బోదించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సమయానికి యూనిఫామ్ లు , పుస్తకాలు, బ్యాగులను కూడా అందించామని మంత్రి గుర్తు చేశారు. అదే విధంగా రావినూతల, చందలూరు ప్రాంతాల్లో వచ్చే ఏడాదికి జూనియర్ కాలేజీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు మంత్రి రవికుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నా

# మచిలీపట్నంలో నిర్వహించిన వైసీపీ భారీ ర్యాలీ

**మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మారుమ్రోగిన నినాదాలు**

మచిలీపట్నం (పెన్ పవర్ ) డిసెంబర్ 15 : మెడికల్ కాలేజీల ప్రైవేడీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి చేపట్టిన సంతకాల ఉద్యమంలో భాగంగా కృష్ణాజిల్లాలో చేపట్టిన సంతకాల సేకరణ పత్రాలను సోమవారం మచిలీపట్నం నుండి తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయానికి తరలించారు వైసీపీ ఇచ్చిన పిలుపు మేరకు కృష్ణా జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో సంతకాల సేకరణ కార్యక్రమాలను చేపట్టి ప్రజల నుండి సంతకాలను సేకరించారు ప్రజలు స్వచ్ఛం దంగా సంతకాలు చేసి ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన సంతకాల పత్రాలను తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయానికి తరలించవలసి ఉండగా కృష్ణా జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో సేకరించిన సంతకాల పత్రాలను వైసిపి కేంద్ర కార్యాలయానికి కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షులు మాజీ మంత్రి పేర్ని నాని సమక్షంలో తరలించారు ఆయా నియోజకవర్గాల నుండి చేపట్టిన సంతకాల సేకరణ పత్రాలను తీసుకుని వచ్చి అక్కడ ఏర్పాటు చేసిన వాహనాల లో ఉంచారు రామనాయుడు సెంటర్ సమీపంలోని జిల్లా వైసీపీ కార్యాలయం నుండి వైసీపీ



నియోజకవర్గాల సమన్వయకర్తలు ప్రజాప్రతినిధులు మాజీ శాసనసభ్యులు ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తలు భద్రపరిచిన సంతకాల పత్రాల ను అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో సమకూర్చి ర్యాలీలో పాల్గొన్నారు జిల్లా వైసీపీ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ రేవతి సెంటర్ ను కలుపుకొని ప్రధాన రోడ్డు మీదుగా కోనేరు సెంటర్ కి చేరుకుంది అక్కడ జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాలలో సేకరించిన సంతకాల పత్రాల ను ప్రత్యేక వాహనంలో తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయానికి తరలించే కార్యక్రమాన్ని మాజీ మంత్రి పేర్ని నాని జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి పేర్ని నాని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో ఏడు నియోజకవర్గాలలో నాలుగు లక్షల సంతకాలు సేకరించడం జరిగిందన్నారు సంపద సృష్టిస్తానని చెప్పి న పెద్దమనిషి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల మీద రెండు లక్షల 66 వేల 175 కోట్ల రూపాయలు 18 మాసాల్లో అప్పులు చేశారని ఆరోపించారు మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లాలో సేకరించిన సంతకాల ను వైసిపి కేంద్ర కార్యాలయానికి సోమవారం తరలించడం జరుగుతుందన్నారు మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ ఆలోచన నిర్మించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మచిలీపట్నం వైసీపీ ఇంచార్జ్ పేర్ని కిట్టు అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ పెడన వైసీపీ ఇంచార్జ్ ఉప్పల రాము కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక రాము మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేటర్లు జడ్పిటిసిలు వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బలసాని కోటి సంతకాల ప్రజా ఉద్యమం..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 15.:గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు బైపాస్ రోడ్డులో గల, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి, గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయం వరకు, కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా, భారీ ర్యాలీగా వెళ్లిన, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బలసాని కిరణ్ కుమార్.మాజీ ముఖ్యమంత్రి , వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి సంబంధించి, గుంటూరు పార్లమెంట్ పరిధిలో గల అన్ని నియోజకవ ర్గాలలో సంతకాలు సేకరించిన పత్రాలను, తాడేపల్లి లోని కేంద్ర కార్యాలయంలో అందించేందుకు, గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయం వద్ద నుండి భారీ ర్యాలీగా బయలుదేరి, లాడ్జి సెంటర్ లోని "డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్. విగ్రహం వద్ద వరకు ర్యాలీగా వెళ్ళి, కూటమి ప్రభుత్వ వివక్ష వైఖరికిపై కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమానికి నిర్వహించడం జరిగినది. అనంతరం, గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయం నుండి, గుంటూరు పార్లమెంట్ పరిధిలో గల అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ %డ% పార్లమెంట్ పరిశీలకులతో కలిసి లాడ్జి సెంటర్ గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్. విగ్రహం వరకు ర్యాలీగా వెళ్ళి, అంబేద్కర్ కి నివాళాలు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో, ప్రత్తిపాడు %డ% తెనాలి నియోజకవర్గ పరిశీలకులు షేక్ గులాం రసూల్ మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు ...తూనుగుంట్ల సాయిబాబా




భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్,15:భాషా ప్రయోక్త రాష్ట్రాల కొరకు కట్టుబడి కృషిచేసి రాష్ట్ర ఏర్పాటుకు ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. ఆది వారం పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా భట్టిప్రోలు మండలంలో పలు ప్రాంతాలలో ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక రథం సెంటర్ లోని సాయిబాబా ఆలయం వద్ద నున్న అమరజీవి పొట్టి శ్రీరా ములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం 50 రోజులకు పైగా ఆమరణనిరాహారదీక్ష చేసి రాష్ట్ర సిద్ధి కోసం అమరజీవి శ్రీరాములు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, బూర్లే చంద్రశేఖర్,కొత్త నాగా వెంకట రవితేజ,బుర్లె, రామప్రసాద్ కోరాల రవికుమార్,నాగరా జేష్,శనగపల్లి శ్రీనివాస ప్రసాద్ గుప్త,కొత్త మాసుగుప్తా తదితర ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 20న నూతన తరహా న్యాయ సేవల శిబిరం కార్యక్రమం

మచిలీపట్నం (పెన్ పవర్ ) డిసెంబరు 15 : ఈ నెల 20వ తేదీన పెడనలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నూతన తరహా న్యాయ సేవల శిబిరం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య అధికారులను ఆదేశించారు సోమవారం మధ్యాహ్నం ఆయన జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై నూతన తరహా న్యాయ సేవల శిబిరం కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై చర్చించారు ఈ సందర్భంగా డిఎల్ఎస్ఎ కార్యదర్శి మాట్లాడుతూ జాతీ య, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిపాలనా యంత్రాంగం సహకారంతో ఈ నెల 20వ తేదీన పెడన మండలంలోని 216 జాతీయ రహదారి పక్కన ఉన్న పెడన ఫంక్షన్ హాల్లో నూతన తరహా న్యాయ సేవల శిబిరం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, పలువురు న్యాయమూర్తులు పాల్గొంటారని తెలిపారు. కార్య క్రమ ముఖ్య ఉద్దేశాన్ని ఆయన వివరిస్తూ, సమాజంలో బాల్య వివాహాల నిషేధం, మాదకద్రవ్యాల దుర్వినియోగం వంటి సాంఘిక దురాచారాలపై అవగాహనతోపాటు ప్రజల సంక్షే మం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాల సద్వినియోగంపై న్యాయవ్యవస్థ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించటం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. దీనితోపాటుగా డిఎల్ఎస్ఎ ద్వారా సామాన్యుడికి ఉచిత



న్యాయ సహాయం అందించే అంశాలపై అవగాహన కల్పిం చడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో వెనుకబడిన తం గతులు, సాంఘిక, గిరిజన, వికలాంగులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ తదితర శాఖలు ప్రజలకు వారు అందిస్తున్న పథకాలు, సేవలను వివరిస్తూ ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. సాంఘిక దురాచారాలపై సాం స్కృతిక లఘునాటికలు కూడా ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరూ సమన్వయం చేసుకుం టూ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారుసమావేశంలో జిల్లా ఇంచార్జ డిఆర్ఓ, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, కార్యక్రమ నోడల్ అధికారి డిఆర్డిఏ పీడీ హరిహరనాథ్, గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, వెనుకబడిన తరగతులు, సాంఘిక సంక్షేమ శాఖ, ఐసిడిఎస్, గృహ నిర్మాణం, విద్య, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

ప్రతి సచివాలయం పరిధిలో నూరు శాతం

## వ్యర్థాలను తడి, పొడిగా వేరు చేయాలి..

**కమిషనర్ పులి శ్రీనివాసులు..**



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 15.గుంటూరు నగరంలో వార్డ్ ల వారీగా ప్రతి సచివాలయం పరిధిలో నూరు శాతం వ్యర్థాలను తడి, పొడిగా వేరుగా ఇచ్చేలా ప్రజలకు కార్యదర్శులు, కార్మికులు అవగాహన కల్గించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం సంగడి గుంట, ఆర్టీసి కాలనీ, పాత బస్టాండ్ ఏ టు జెడ్ సందు, చాకలి గుంట తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరాన్ని పర్యావరణహిత నగరంగా మార్చుకోవాలంటే ప్రతి ఇంటి నుండి వ్యర్థాలను తడి,పొడిగా వేరు చేసే ప్రజారోగ్య కార్మికులకు ఇవ్వాలన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) మార్గదర్శకాల మేరకు వ్యర్థాల విభజన ముఖ్యమైన అంశమని, మైక్రో ప్యాకెట్ ల వారీగా ఆవిధంగా సేకరణకు కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు భాధ్యత తీసుకోవాలన్నారు. చాకలి గుంట ప్రాంతాన్ని పరిశీలించి, మొక్కలు నాటి, సదరు ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు చేపట్టిన అనంతరం సదరు కాంట్రాక్టరే వ్యర్థాలను తొలగించాలన్నారు. పనులు జరిగే సమయాల్లో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా అక్కడే ఉండాలని స్పష్టం చేశారు.పర్యటనలో డిఈఈలు హనీఫ్, వెంకట రమణ, ఎస్ఎస్ అయూబ్ ఖాన్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో నాయకులను తయారుచేసే

## కర్మాగారం తెలుగుదేశం పార్టీ... ఎమ్మెల్యే గళ్ళా మాధవి..




పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 15.తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి పునాదిగా నిలుస్తూ, నైతిక విలువలు, క్రమశిక్షణ కలిగిన నాయకులను తయారుచేసే కర్మాగారంలా పనిచేస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో 23వ, 28వ డివిజన్ల తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజల్లో నిజాలతో తిప్పికొట్టాలని సూచించారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పించే బాధ్యతను తామే తీసుకుంటామని స్పష్టం చేశారుప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళి, వివరించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. అలాగే, నియోజకవర్గంలోని స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని, ప్రతి కార్యకర్తే పార్టీ బలమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్లు మేళం సైదయ్య, తన్నీరు కృష్ణ,లామ్ వర్ధన్ , ఏపీ యాదవ్ మరియు పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఖో-ఖో లో బ్రహ్మనాయుడు స్కూలు విద్యార్థుల హవా



పెన్ పవర్ కారంపూడి డిసెంబర్ 15:-కారంపూడి మండలం బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ బాలురు, బాలికలఈ నెల 8,9,10 మూడు రోజుల విజ్ఞాన్ యూనివర్సిటీ వారు నిర్వహించిన గురజాల డివిజన్ సెయింట్ జోసెఫ్స్ రెంటచింతల పాఠశాల వేదికగా జరిగిన క్రీడా పోటీలలో బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బాలుర విభాగంలో అండర్-14,అండర్- 17 విభాగాలలో మొదటి స్థానం బాలికల విభాగంలో అండర్-17 ద్వితీయ స్థానం సాధించారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ. శివ శేషిరెడ్డి తెలిపారు.అథ్లెటిక్స్ విభాగంలో 800 మీటర్స్ బాలికల విభాగంలో హర్షిత ప్రథమ స్థానం.అండర్-17 బాలుర విభాగంలో అంకమ్మరాజు బ్రాడ్ జంప్ లో ద్వితీయ స్థానం గెలుపొందడం జరిగినదని పాఠశాల వ్యాయా మ ఉపాధ్యాయులు స్వర్ణ రాజు, అమల,సుష్మిత తెలియజేశారు.ెగలుపొందిన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ బాల నాయక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన మైనేని చౌదరి



వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ డిసెంబర్, 15:ంవెన్యూ మరియు రిజిస్ట్రేషన్..స్టాంప్స్ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ మరియు గృహ నిర్మాణ మరియు పౌర హక్కుల శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి లను వేమూరు మండలం పెనమద్రు గ్రామానికి చెందిన ఆధ్యాత్మికవేత్త మైనేని సత్యనారాయణ చౌదరి ఆదివారం రేపల్లెలో వారిని కలిసి ముచ్చటించారు

# సెల్ ఫోన్ లైట్ల వెలుగులలో ఖననం

సౌకర్యాలు లేమిలో ముస్లింల ఖబ్రస్థానం

ముున్సిపాలిటీ నిర్లక్ష్యం



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 15: చీకటి కప్పిన రాత్రి వేళల్లో సెల్‌ఫోన్ లైట్లు మాత్రమే వెలుగు కాంతిగా మార్చుకుని, పార్థివదేహాన్ని ఖననం చేయాల్సిన పరిస్థితి. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతంలో జరిగిన సంఘటన కాదు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ముస్లిం ఖబ్రస్థానం వద్ద ఆదివారం నాడు జరుగిన హృదయవిదారక దృశ్యం. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ పవిత్ర స్థలం చీకటి, మురికి, అసౌకర్యాల మధ్య పడిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్నోసార్లు సౌకర్యాలు కల్పించాలని మున్సిపాలిటీ అధికారులకు విన్నపాలు చేసినా చర్యలు లేవని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఖబ్రస్థానం వద్ద రాత్రి ప్రార్థనల తర్వాత జరిగే అంత్యక్రియల సమయంలో, విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజలు బాధపడుతున్నారు. మా తల్లిదండ్రులు, స్నేహితులు మమ్మల్ని వదిలి వెళ్లిన తర్వాత కనీసం శాంతిగా వారి స్మృతులకు సమాధి చేయాలి. కానీ ఇక్కడ చీకటి మధ్య సెల్‌ఫోన్ లైట్లు పట్టుకుని మట్టి చేయాల్సి వస్తోంది. ఇది మన హృదయాలను బాధిస్తోందని స్థానిక ముస్లిం సమాజ నాయకులు తెలిపారు. అతని కుటుంబం గత వారం ఒక స్నేహితుడి అంత్యక్రియలో పాల్గొన్నప్పుడు ఈ పరిస్థితిని ఎదుర్కొంది. చీకటిలో మట్టి చేసుకున్నామని అన్నారు. స్థానిక ముస్లిం సమాజం నుంచి ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు విన్నపాలు చేశాము. మేము మున్సిపల్ కమిషనర్‌కు, ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు లిఖిత ఫిర్యాదులు చేశాం. కానీ ఎట్టి ప్రయోజనం లేదు. ఖబ్రస్థానం గోడలు, వెలుగు సౌకర్యాలు కోరాం. ఇప్పటికీ అధికారులు నిశ్శబ్దంగా ఉన్నారు, అని ఎంఐఎం నాయకులు తెలిపారు. నరసరావుపేట మున్సిపల్ అధికారులు ఈ విషయంపై స్పందించాల్సిన అవసరం ఉంది పలు ముస్లిం సంఘాలు దీనిపై దృష్టి పెట్టి, సహాయం చేస్తామని తెలిపాయి అని చెప్పారు. ఇది కేవలం ముస్లిం సమాజ సమస్య కాదు, మానవత్వానికి సంబంధించినది. ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోవాలి అని నాయకులు పిలుపునిచ్చారు

## ప్రతి అర్జీని పీజీఆర్ఎస్ పోర్టల్ లో నిక్షిప్తం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 15 పీజీ ఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు వీక్షణ సమావేశం ద్వారా హాజరయ్యారు. జిల్లా నలు మూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించికున్నారు. కొన్నిటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపగా, కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారణకు ఆదేశించారు. మొత్తంగా 173 అర్జీలు నమోదు అయ్యాయి రెవెన్యూ డివిజన్, మండల స్థాయిలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమాలు బాగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని మండల కార్యాల యాల లో తప్పనిసరిగా పిజిఆర్ఎస్ జరగాలన్నారు. అధికారులకు ఇచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో అర్జీలను సమర్పించాలన్నారు. అక్కడ పరిష్కారం జరగకపోతే ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వాలన్నారు. అప్పటికీ పరిష్కారం దొరకని పక్షంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వాలని వివరించారు. ఈ విధానం ప్రజలకు అర్థమయ్యేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పంచాయతీ శాఖ, డిఆర్డిఏ, చీరాల మున్సిపాలిటీ, వేటపాలెం తహసిల్దార్ పరిధిలో అర్జీలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. పనరావృతమయ్యే అర్జీలలలో రిజిస్ట్రేషన్ శాఖకు 54 నమోదు కావడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీజీఆర్ఎస్ అర్జీలపై ఎప్పటికప్పుడు ఆడిట్ నిర్వహించాలన్నారు. ఇ-ఆఫీస్ విధానాన్ని అధికారులు అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆఫీస్ విధానంలో ఒకరోజు 9 గంటల్లో బాపట్ల జిల్లా నుంచి 1,363 ఫైల్స్ చూడడం, పరిష్కరించడంపై రాష్ట్రంలోనే ఏడో స్థానంలో నిలిచానన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులంతా కలెక్టర్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఖజానా శాఖలో ఇ-ఫైల్స్ ఒక్కటి కూడా నమోదు కాకపోవడంపై ఆరా తీశారు. నిర్లిప్తంగా ఉండరాదని, కచ్చితంగా ఈ ఫైలింగ్ జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీఓ గ్లోరియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కి ఘన నివాళులు అర్పించిన బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్:



యువత ఆదర్శంగా తీసుకొని లక్ష్య సాధనలో ముందుకు సాగాలి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వంఅమరజీవి పొట్టి శ్రీరాములు మొక్కవోని దీక్షను నేటి యువత ఆదర్శంగా తీసుకొని తమ లక్ష్య సాధనకు ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు జాతి చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహానుభావుడని కొనియాడారు. 1901 మార్చి 16న నెల్లూరు జిల్లా పద్మావతీపురంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే సేవాభావం, త్యాగబుద్ధితో పెరిగారని తెలిపారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా, గాంధేయవాదిగా మహాత్మా గాంధీ సత్యం%-%అహింస సిద్ధాంతాలను జీవితాంతం ఆచరించారని పేర్కొన్నారుఉద్యోగం, సౌకర్యవంతమైన జీవితం ఉన్నప్పటికీ, వాటన్నింటినీ త్యాగం చేసి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. హరిజనోద్ధరణ కార్యక్రమాలలో విశేష పాత్ర పోషించారని, రాజకీయ పదవులు గానీ, వ్యక్తిగత లాభాల పట్ల గానీ ఎలాంటి ఆసక్తి చూపకుండా ప్రజల హక్కుల కోసమే నిరంతరం పోరాటం సాగించారని తెలిపారుతెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలనే ఆశయంతో ఆయన చేసిన పోరాటం చరిత్రాత్మకమన్నారు. మద్రాసు ప్రెసిడెన్సీలోని తెలుగు ప్రాంతాలను వేరు చేసి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ 1952 అక్టోబర్ 19న మద్రాసు (చెన్నై)లో ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారని వివరించారు58 రోజుల పాటు కొనసాగిన ఆ దీక్షలో ఆరోగ్యం తీవ్రంగా క్షీణించినప్పటికీ తన నిర్ణయాన్ని మార్చుకోలేదని, చివరకు 1952 డిసెంబర్ 15న తెలుగు ప్రజల కల సాకారం కావాలని కోరుకుంటూ ప్రాణత్యాగం చేశారని తెలిపారు. ఆయన మరణానంతరం 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆయన త్యాగమే భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు బాట వేసిందన్నారుపొట్టి శ్రీరాములు కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక ఉద్యమం, ఒక స్ఫూర్తి అని తెలిపారు. ఆయన జీవితం త్యాగం, నిబద్ధత, నిజాయితీకి ప్రతీకగా నిలిచిందని, తెలుగు ప్రజల హక్కుల సాధనలో ఆయన చూపిన మార్గం నేటికీ తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని చెప్పారు. అందుకే ఆయనను గర్వంగా "ఆంధ్రుల అమరజీవి"గా స్మరిస్తున్నామని తెలిపారు. ఆయన మొక్కవోని దీక్షను నేటి యువత ఆదర్శంగా తీసుకొని లక్ష్య సాధనకు ముందుకు సాగాలని, ప్రజాసేవే సంకల్పంగా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డీఎస్పీ పి.బాల మురళీకృష్ణ, ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి, ఏఓ బి. శ్రీనివాసరావు, ఆర్.ఐ. షేక్ మౌలుద్దీన్, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో సమర్థవంతంగా బందోబస్తు విధులు నిర్వహించాలి.. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 15.మంగళగిరిలోని 6వ బెటాలియన్ ప్రాంగణంలో ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాల జారీ కార్యక్రమానికి సంబంధించి నిర్వహించాల్సిన బందోబస్తు విధుల గురించి గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీస్ అధికారులకు విస్తృతంగా దిశా నిర్దేశం చేశారుఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించి రూపొం దించిన "చిత్ర పటాన్ని" ఆధారంగా చేసుకొని సభా ప్రాంగణం, ప్రాంగణంలోకి ప్రవేశించే మరియు నిష్క్రమించే మార్గాలు, వీవీఐపీ, వీఐపీ మరియు అభ్యర్థుల వాహనాల రాకపోకల మార్గాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ఆహార పదార్థాల సరఫరా కేంద్రాలు, అత్యవసర మార్గాలు, గ్యాలరీలు, గ్యాలరీల్లోకి అభ్యర్థులను అనుమతించే విధానం, స్టేజి చుట్టుప్రక్కల బందోబస్తు ఏర్పాట్లు, పోలీస్ అధికారులు నిర్వహించాల్సిన విధులు తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. అదే విధంగా పలు సెక్టార్లలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు తమ విధి ప్రదేశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండటంతో పాటు, తమ సెక్టార్‌కు కేటాయించిన సిబ్బందికి కూడా తగిన సూచనలు ఇచ్చి సమర్థవంతంగా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు.వీవీఐపీ, వీఐపీ మరియు అభ్యర్థులకు కేటాయించిన మార్గాల ద్వారా మాత్రమే ప్రవేశం కల్పించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.ముఖ్యంగా స్టేజి ర్యాంప్‌వద్ద భద్రతా ఏర్పాట్లు నిర్వహించే సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రూట్ మరియు పార్కింగ్ బందోబస్తు విధులు నిర్వహించే సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ప్రతి సెక్టార్ ఇంచార్జి తమకు సమీపంలోని సెక్టార్ ఇంచార్జీలతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ, కార్యక్రమం ప్రారం భం నుంచి ముగింపు వరకు సమిష్టిగా విధులు నిర్వహించాలని సూచించారు.ప్రతి సెక్టార్‌లో పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్‌ను వినియోగిస్తూ, తగిన మార్గదర్శక సూచికలు ఏర్పాటు చేయాలని, రోడ్లపై ఎక్కడా అనధికారిక పార్కింగ్ జరగకుండా చూసి, కేటాయించిన ప్రదేశాల్లోనే వాహనాల పార్కింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు అందరూ సమన్వయంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సందర్శించి, సీసీ కెమెరాల అమరికలు మరియు పనితీరును పరిశీలించారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ఉన్నతాధికారులకు సమాచారం అందించి సమస్యలను పరిష్కరిం చాలని సూచించారు. స్టేజి నిర్మాణాన్ని పరిశీలించి, స్టేజి పరిసరాల్లో భారీ కేడింగ్ పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ మరియు కమ్యూనికేషన్ విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు రమణ మూర్తి, రవి కుమార్ , హనుమంతు , ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు , నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్ , ఇతర డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు

అమరజీవి పొట్టి శ్రీరాములు

## చిరస్మరణీయులు ...తూనుగుంట్ల సాయిబాబా



భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్,15:భాషా ప్రయోక్త రాష్ట్రాల కొరకు కట్టుబడి కృషిచేసి రాష్ట్ర ఏర్పాటుకు ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా భట్టిప్రోలు మండలంలో పలు ప్రాంతాలలో ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక రథం సెంటర్ లోని సాయిబాబా ఆలయం వద్ద నున్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం 50 రోజులకు పైగా ఆమరణనిరాహారదీక్ష చేసి రాష్ట్ర సిద్ధి కోసం అమరజీవి శ్రీరాములు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు,బుర్లే చంద్రశేఖర్,కొత్త నాగా వెంకట రవితేజ,బుర్లె, రామప్రసాద్ కోరాల రవికుమార్,నాగరా జేష్,శనగపల్లి శ్రీనివాస ప్రసాద్ గుప్త,కొత్త మాసుగుప్తా తదితర ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని

## నిర్వహించిన జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 15:తమ సమస్యలు విన్నవించుకున్న 75 మంది అర్జీదారులువృద్ధుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సహృదయ భావనతో వారి సమస్యలు పరిష్కరించాలిజిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వంవృద్ధుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సహృదయ భావనతో వారి సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారుజిల్లా నలుమూలల నుండి వచ్చిన 75 మంది అర్జీదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ విన్నవించుకున్నారు. వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి, అర్జీలను చట్టపరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. వృద్ధుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సహృదయ భావనతో వారి సమస్యలు పరిష్కరించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు సమాజంలో కొందరు వ్యక్తులు వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మన మొదటి గురువులు తల్లి%-%దండ్రులని, వారు మన కోసం తమ జీవితాన్ని త్యాగం చేశారని ప్రతి ఒక్కరూ గ్రహించాలని జిల్లా ఎస్పీ గారు హితవు పలికారు. వృద్ధాప్యంలో వారిని నిర్లక్ష్యం చేయడం సరికాదని, వారిని ఆదరించి, గౌరవించి, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా ఎస్పీ తెలిపారుకుటుంబ కలహాలు, స్థల వివాదాలు, నగదు లావాదేవీలకు సంబంధించిన సమస్యలు, వృద్ధాప్యంలో తమను చూసుకోవడం లేదని వృద్ధులు వ్యక్తం చేసిన ఫిర్యాదులు తదితర పలు సమస్యలపై పిర్యాదిదారుల నుండి మొత్తం 75 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, డిసిఆర్బీ డీఎస్పీ పి. బాల మురళీకృష్ణ, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ కె. భుజంగరావు, పీజీఆర్ఎస్ సెల్ డబ్ల్యూఎస్ఐ లక్ష్మీరాజ్యం, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నా

మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి

విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేసిన కూటమి నాయకులు...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 15.భారతీయ జనతాపార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఈరోజు నగరంలో స్థానిక హాలీవుడ్ బాలీవుడ్ సెంటరు నాలుగు రోడ్ల కూడలిలో భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి విలువలతో రాజకీయం చేసిన వ్యక్తి అన్ని వర్గాల వారికి ఆమోద యోగ్యమైనటువంటి వ్యక్తి ప్రొక్రాన్ అణుపరీక్షల ప్రముఖులు శ్రీ అటల్ బిహారీ వాజపాయ్ గారి శతజయంతి ఉత్సవాలు సందర్భంగా విగ్రహం ఏర్పాటు చేయు సందర్భంలో ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర కమిషనర్ పులి శ్రీనివాసరావు జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ర శివన్నారాయణ మకుటం శివ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపాటి స్వరూపరాణి ఈదర శ్రీనివాసరెడ్డి వైవీ సుబ్బారావు ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ తోట శ్రీనివాసరావు బజరంగ్ రామకృష్ణ తాడువాయి రామకృష్ణ సీనియర్ నాయకులు వనమా పూర్ణచంద్రరావు కొత్తూరు వెంకట సుబ్బారావు ఆర్ లక్ష్మీపతి నేరెళ్ల మాధవరావు తోట రామకృష్ణ పాలపాటి రవికుమార్ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ పాండురంగ విఠల్ కొక్కెర శ్రీనివాసయాదవ్ గాజుల వెంకయ్య నాయుడు భీమినేని చంద్రశేఖర్ వంగిపురపు విమలాదేవి కత్తి మేరీసరోజినీ నారాయణరెడ్డి సాధు రామకృష్ణ సురేష్ జైన్ రాధా మాధవి త్రిపురమల్లు వాణి నగర ప్రముఖులు మాదాల రత్నగిరి బాబు తిరువీధి కృష్ణబాబు వివిధ మోర్చాల అధ్యక్షులు మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మారుతున్న గ్రామాల రహదారులు

**కాకినాడ, డిసెంబర్ 15, పెన్ పవర్:** వచ్చే సంవత్సరం నిర్వహించనున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం గ్రామీణ రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించింది. కేంద్రం నుంచి రూ.2,120 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పథకం కింద మరిన్ని నిధులతో గ్రామాల ముఖచిత్రాన్ని మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. 2026 మార్చి నాటికి అధిక శాతం రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని కూటమి సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. పంచాయతీ ఎన్నికల నాటికి వీటి నిర్మాణం పూర్తి చేయాలని భావిస్తోంది.ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ క్రమంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, స్థానిక ఎన్నికలకు ఇప్పటి నుంచే ముందస్తు వ్యూహాలను సిద్ధం చేసుకుంటుంది. ప్రస్తుత పంచాయతీల గడువు వచ్చే 2026, ఏప్రిల్ 2తో ముగుస్తుంది. ఆ తర్వాత తిరిగి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి. కాస్త అటు ఇటు అయినా సరే.. 2026 ఏడాది చివరి నాటికి రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది.ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించింది. మరీ ముఖ్యంగా గ్రామీణ రహదారుల రూపురేఖలు పూర్తిగా మార్చబోతున్నారు. ఇప్పటికే గుంతల రోడ్లను మరమ్మతులు చేసేందుకు గాను 'పల్లె పండుగ' పేరుతో వినూత్న కార్యక్రమం అమలు

చేస్తున్న సంగతి తెలిసిందే.పంచాయతీ ఎన్నికల నిర్వహణ కన్నా ముందే వాటి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. దీనిలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను ఇప్పటికే సమీకరించుకుంది. సాస్కీ (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) కింద కొన్ని రోజుల క్రితమే కేంద్ర ప్రభుత్వం ఏపీకి రూ. 2,120 కోట్లను మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి ఖర్చు చేయనున్నారు. అలానే 15వ ఆర్థిక సంఘం నిధులు మరో రూ. 900 కోట్లతో పాటుగా.. ఉపాధి హామీ పథకం కింద కేంద్రం నుంచి ఏపీకి మరో రూ. 2 వేల కోట్లు వరకు నిధులు రానున్నాయి.ఈ మొత్తం భారీ నిధులతో పల్లెల ముఖచిత్రాన్ని మార్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నిధులను వినియోగించి.. 2026, మార్చి నాటికి గ్రామీణ ప్రాంతాల్లో అధిక శాతం రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కూటమి సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. ఆ దిశగా చర్యలు వేగవంతం చేసింది.ఇదిలా ఉంటే.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏపీలో రూ. 2 వేల కోట్ల ఉపాధి నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల మేర రోడ్లను నిర్మించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కూడా మరో రూ. 2 వేల కోట్ల ఉపాధి నిధులను రహదారుల నిర్మాణం కోసం ఖర్చు చేయనున్నారు. పల్లె పండుగ బకాయిలకు సంబంధించి త్వరలోనే మరో రూ. 200 కోట్లు విడుదల చేయడానికి సిద్ధమవుతున్నారు.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో.. గత వైసీపీ హయాంలో పూర్తిగా ధ్వంసమైన గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుంది. ఇందుకోసం గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో రహదారుల నిర్మాణం, అభివృద్ధి చేపట్టనుంది. వీటితో పాటు సర్కార్.. ఏపీలోని గ్రామ పంచాయతీల్లో పట్టణ స్థాయి సదుపాయాలు కల్పించేందుకు అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా కొన్ని రోజుల క్రితం స్వర్ణ పంచాయతీ పోర్టల్‌ను ప్రారంభించారు. దీని ద్వారా ఇన్నాళ్లు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకే పరిమితమైన ఆన్‌లైన్ వ్యవస్థను

గ్రామీణ ప్రాంతాలకూ తీసుకొచ్చారు.

## కోహెడను డివిజన్ గా ప్రకటించాలి

**రంగారెడ్డి: పెన్ పవర్:** జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీ లను విలీనం చేసి నూతనంగా ఏర్పాటు చేసిన డివిజన్లలో 53వ డివిజన్ గా ఏర్పడిన తొర్రూరు డివిజన్ ని రద్దు చేసి కోహెడ ను డివిజన్ గా ప్రకటించాలని కోరుతూ కోహెడ అఖిలపక్ష ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. తుర్కయంజాల్ మరియు తొర్రూరు డివిజన్లను చార్మినార్ జోన్ లో కలుపుతూ ప్రభుత్వం ప్రకటించడానికి రద్దుచేసి ఎల్బీనగర్ జోన్ లో కలపాలని డిమాండ్ చేయాటం జరిగింది. 1000 ఎకరాల విస్తీర్ణం ఉన్న కోహెడను డివిజన్ గా ప్రకటించకుండా స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తన స్వార్థపూరిత రాజకీయాల కోసం తన గ్రామ0 తొర్రూరును డివిజన్ గా చేశాడని ఆరోపించారు.కోహెడ ను డివిజన్ గా ఏర్పాటు చేసే వరకు నిరసన కొనసాగుతుందని హెచ్చరించారు అఖిలపక్ష నాయకులు...

## రైల్వే స్టేషన్లో గంజాయి పట్టివేత

**వికారాబాద్: పెన్ పవర్:**వికారాబాద్ జిల్లా తాండూర్ రైల్వే స్టేషన్లో కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్ నుంచి దిగుతున్నాయి ఇతర ప్రాయానికుల నుంచి ఎక్సైజ్ పోలీసులు గంజాయి ప్యాకెట్లను పట్టుకున్నారు. వీటి తో పాటు గంజాయి చాక్లెట్లు కూడా లభ్యం అయ్యాయి. ఈ సందర్భంగా ఎక్సైజ్ డిప్యూటీ సూపర్నెంట్స్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విశ్వసనీయ సమాచార మేరకు కోణార్క్ ఎక్స్ప్రెస్ తో గంజాయి సరఫరా అవుతుందని అనుమానంతో ప్రయాణికులను చేస్తుండగా ఇద్దరు వ్యక్తుల నుంచి ఈ గంజాయి లభించినట్లుగా తెలిపారు వీరిని అదుపులో తీసుకొని విచారణ చేపడతామని అన్నారు.

## ఆ మూడు జిల్లాలపైనే ఆశలు

**అనంతపురం, డిసెంబర్ 15, పెన్ పవర్:** వైఎస్ జగన్ ఆశలు 2029 ఎన్నికల్లో కూడా నెరవేరేటట్లు కనిపించేటట్లు లేదు. ఇందుకు అనేక కారణాలున్నాయి. కూటమి ప్రభుత్వం అనేక తప్పిదాలు చేసినప్పటికీ వారు జనంలో ఉంటున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెబుతున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం ప్రజల్లోకి బాగా వెళ్లినట్లు కనిపిస్తుంది. కూటమి కలిసి ఉన్నంత కాలం జగన్ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉండకపోవచ్చని ఉండవల్లి అరుణ్ కుమార్ వంటి వారు కూడా చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కుల రాజకీయాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఉంటుంది. అదే సమయంలో కూటమి ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాలను విస్మరించడం లేదు.వైసీపీకి ప్రస్తుతం రాయలసీమలోని మూడు జిల్లాల్లో తప్పించి ఎక్కడా బలం పుంజుకోలేదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. రాయలసీమలోనూ కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలో మాత్రమే వైసీపీ ఈ రెండేళ్లలో కాస్త పుంజుకుందని, కానీ కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల్లో వైసీపీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నది

విశ్లేషకుల అంచనా. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కొన్ని ప్రజల్లో అసంతృప్తికి గురి చేసినప్పటికీ అది వైసీపికి ప్లస్ అయ్యేంతగా లేవన్నది వాస్తవం. ఎందుకంటే కొద్దో గొప్పో.. బతిమాలి కేంద్రం నుంచి నిధులను తీసుకు రావడంలో చంద్రబాబు ఒకింత సక్సెస్ అవుతుండటంతో వైసీపీ వైపు చూసే అవకాశం లేదంటున్నారు.ముఖ్యంగా పవన్ కల్యాణ్ వంటి వారు కూటమిలో మిత్రులుగా ఉండటం కూడా కలసి వచ్చే అంశమే. జనసేనకు ఓటింగ్ లేకపోయినా సామాజికవర్గం, ఫ్యాన్స్ బలం పోలింగ్ కేంద్రాల వద్ద కూటమికి అండగా ఉంటుందన్న భావన వ్యక్తమవుతుంది. పవన్ కల్యాణ్, చంద్రబాబు, లోకేశ్ లు నిత్యం జనంలో ఉండటంతో పాటు సమస్యల పరిష్కరానికి కొద్దో గొప్పో కృషి చేయడం కూడా కలసి వచ్చే అంశంగా చెబుతున్నారు. కూటమికి, జగన్ ప్రభుత్వానికి మధ్య పోలిక పెట్టి చూస్తే పెద్దగా తేడా లేకపోవడం కూడా ఎన్డీఏ విజయానికి దోహదపడతాయంటున్నారు. అయితే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో లెక్కలు మారే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇప్పటి వరకూ అయితే జగన్ కు వచ్చే ఎన్నికల్లోనూ ఛాన్స్ లేనట్లేనని అంటున్నారు.

# జగన్ కు దూరమవుతున్న ఫ్యామిలీలు



**విజయవాడ, డిసెంబర్ 15, పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి మంచి పట్టున్న పొలిటికల్ ఫ్యామిలీలు జగన్ వెంట నడిచాయి. ముఖ్యంగా రాజశేఖర్ రెడ్డి తో ఉన్న అనుబంధం, ఆపై సామాజిక వర్గ ప్రభావంతో చాలామంది నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారు. ప్రధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, కేతిరెడ్డి ఫ్యామిలీ.. వంటి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబాలు జగన్ వెంట నడిచాయి. అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఫ్యామిలీలకు ప్రాధాన్యత తగ్గింది. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వై వి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాంటి నేతలకు మాత్రమే జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యమిచ్చారు. ఆర్థికంగా కూడా చేయూతను అందించారు. అందుకే ఆది నుంచి జగన్ వెంట నడుస్తున్న ఫ్యామిలీలు దూరమైనట్టు కనిపిస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పొలిటికల్ ఫ్యామిలీల అండ ఎక్కువ. శ్రీకాకుళం(నుంచి అనంతపురం వరకు కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన కుటుంబాలన్నీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాయి. అయితే రాజశేఖర్ రెడ్డి మాదిరిగా జగన్ వద్ద వారికి అనుకున్నంత ప్రాధాన్యం లేదు. ఆ బాధతోనే చాలామంది ప్రత్యామ్నాయం లేక పార్టీలోనే కొనసాగుతూ సైలెంట్ గా ఉన్నారు. జగన్మోహన్ రెడ్డికి చెబితే వినరు.. తమ విషయంలో అస్సలు ప్రాధాన్యం ఇవ్వరు అన్న బాధ వారిలో ఉంది. ఆ కారణంతోనే సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు చాలా రోజులు పార్టీకి దూరంగా ఉండిపోయారు. ఫలితాలు వచ్చిన తర్వాత పూర్తిగా సైలెంట్ అయిన ఆయన ఇటీవల మళ్ళీ యాక్టివ్ అయ్యారు.జగన్మోహన్ రెడ్డి తీసుకునే నిర్ణయాలు, ఆయన వ్యవహార శైలి చాలామంది సీనియర్లకు రుచించడం లేదు. తాము జగన్మోహన్ రెడ్డి కోసం త్యాగం చేస్తే.. తమ త్యాగాలను అస్సలు పట్టించుకోవడం లేదన్న బాధ చాలామంది సీనియర్లలో ఉంది.నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి రాజమోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కి సమకాలీకుడు. అందుకే జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని భావించారు. తన ఫ్యామిలీతో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. రాజమోహన్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి, కుమారులు గౌతంరెడ్డి, విక్రమ్ రెడ్డి అంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం గట్టిగానే పని చేశారు. అయితే గౌతమ్ రెడ్డి మరణం తర్వాత ఆకుటుంబానికి క్రమేపి ప్రాధాన్యం తగ్గింది. రాజమోహన్ రెడ్డి సూచనలను జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడం మానేశారు. దీంతో ఆయన తీవ్ర మనస్థాపంతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. పార్టీలో ఉండడం వేస్ట్ అన్నట్టు ఒకనిర్ణయానికి వచ్చినట్లు టాక్ నడుస్తోంది. తీవ్ర నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయత కలిగిన కుటుంబం ఆళ్ళ కుటుంబం. స్వతహాగా పారిశ్రామికవేత్త అయిన ఆళ్లఅయోధ్య రామిరెడ్డిజగన్ వెంటే అడుగులు వేశారు. ఆయన సోదరుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి సైతం జగన్మోహన్ రెడ్డి కోసం, ఆయన నాయకత్వం బలపరిచేందుకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకుఆరాటపడ్డారు. ఎంతగానో కృషి చేశారు. అయితే వారి కృషికి తగ్గ గుర్తింపు ఇవ్వలేదు జగన్మోహన్ రెడ్డి. చివరకు మంగళగిరిలో ఆళ్ల రామకృష్ణారెడ్డికి టికెట్ కూడా ఇవ్వలేదు. దీంతో ప్రస్తుతం ఆ ఫ్యామిలీ అసంతృప్తితోఉంది. ఆళ్ల అయోధ్య రామిరెడ్డి రాజ్యసభ పదవీకాలం జూన్ తో ముగియనుంది. ఆ కుటుంబం సైతం పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.

# 6 వందలకోట్లతో బెజవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధి



**విజయవాడ, డిసెంబర్ 15, పెన్ పవర్:** అమరావతి రాజధానికి దీటుగా విజయవాడ రైల్వే స్టేషన్ ను పిపిపి మోడ్ లో అభివృద్ధి చేయడానికి రైల్వే శాఖ సంసిద్ధమైంది. ఇప్పటికే ప్రతిపాదనలపై ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌ద్వారా రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సెంట్రల్ గవర్నమెంట్ 661.11 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేయడంతో రైల్వే యంత్రాంగం ఈ ప్రతిపాదనలకు శ్రీకారంచుట్టింది.మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్ వంటి తరహాలో అమరావతి రాజధానికి అతి సమీపంలోని విజయవాడ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రతిపాదనలురూపొందించారు. రైల్వే స్టేషన్ అభివృద్ధికి కావాల్సిన బ్లూ ప్రింట్ ను కూడా తయారు చేశారు. విజయవాడ రైల్వే స్టేషన్ ప్రాంతంలో 83.367 చదరపు మీటర్లుగా నిర్ణయించుకోగా వ్యాపార లావాదేవీలకు, స్టాల్స్, హోటల్‌లాంటివి దగ్గర నుంచి రైల్వే కోటర్స్, స్టేషన్ కార్యాలయం వరకు 81.948 చదరపు మీటర్లలో అభివృద్ధి చేయనున్నారు. బెజవాడ రైల్వే స్టేషన్ ను విజయవాడ నగరానికి ఆకర్షణీయంగా నిలిచే విధంగా తూర్పు,పడమర వైపు ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నారు.తూర్పు ముఖద్వారం వైపు పార్లమెంటు ముఖద్వారానికి ధీటుగా సూపర్ లుక్‌తో ఆకట్టుకునే విధంగా నమూనాలను ఇప్పటికే తయారు చేశారు. అలాగే పడమరవైపు వన్ టౌన్ ప్రాంతమంతా కూడా వ్యాపారాలకు ప్రసిద్ధి. ఆ ప్రాంతంలో రైల్వే స్టేషన్ లో సైతం వివిధ వ్యాపారులకు అనుకూలంగా ఉండే విధంగా భవనాలను నిర్మిస్తున్నారు. ఇందులో రెండు మూడు అంతస్తులువ్యాపారులకు అనుకూలంగా నిర్మించడానికి రంగం సిద్ధం చేశారు. ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్ లో మూడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయి. అయితే పెరిగిన రైళ్లకు తోడు ప్రయాణికులసంఖ్య అత్యధికంగా పెరిగింది. దీంతో బడ్జెట్ను కూడా కేటాయించారు.ఇదిలా ఉండగా రైల్వే స్టేషన్ కు తూర్పు వైపు బయట ఉన్న సిటీ బస్టాండ్, స్కూటర్ పార్కింగ్ దగ్గర నుంచి టవర్ క్లాక్ ప్రాంతమంతా కూడా ఈఅభివృద్ధిలో మార్పులు చోటుచేసుకుని ఉన్నాయి. ఈ ప్రాంతం దగ్గర్లో స్టేషన్ కు చెందిన 41.70 చదరపు మీటర్ల ప్రాంతంలో జి ప్లస్ టు భవనం నిర్మించనున్నారు. అలాగే పడమర వైపు జి ప్లస్ టు 6.647 చదరపుమీటర్ల పరిధిలో భవనాలను నిర్మించనున్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో రైల్వే అధికారులు చర్చలు జరిపారు. తూర్పు వైపు నిర్మించనున్న ముఖద్వారం కానీ జి ప్లస్ టు వంటి భవన నిర్మాణాలే కానీ అన్నిటికీఅనుకూలమైన ప్రదేశం ఉండగా పడమర వైపు గాంధీ హిల్ కొండ ప్రాంతంలోని 100 మీటర్ల మేర ఇప్పటికే రైల్వే వెస్ట్ బుకింగ్ కార్యాలయం, టీటీల విశ్రాంతి భవనంతో పాటు ఆర్పీఎఫ్ విశ్రాంతి భవనాలు నిర్మించిఉన్నాయి. రైల్వే స్టేషన్ నిర్మాణానికి ఇప్పటికే గాంధీ హెల్కొండ ప్రాంతంలో మరికొంత భాగం స్టేషన్ అభివృద్ధికి కేటాయించాలని ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటికే చర్చలు జరిగినట్టు సమాచారం దీనికి ప్రభుత్వంసానుకూలం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది.

# ఇక ఎమ్మెల్సీయేనా



**విజయవాడ, డిసెంబర్ 15, పెన్ పవర్:** జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ప్రకటించి ఏడాదవుతుంది. గత ఏడాది డిసెంబరు 9వ తేదీన ఈ ప్రకటన విడుదలయింది. చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఒక మంత్రి పదవి ఖాళీగాఉండటంతో అది నాగబాబుకేనని జనసేన నేతలు ఫిక్స్ అయ్యారు. కానీ ఏడాది నుంచి నాగబాబు మంత్రి పదవి కోసం వెయిట్ చేస్తూనే ఉన్నారు. కానీ ఇంత వరకూ ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. దీంతో నాగబాబుకూడా పెద్దగా యాక్టివ్ గా పాలిటిక్స్ లో కనిపించడం లేదంటున్నారు. నాగబాబుకు మంత్రి పదవి దక్కుతుందని ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అటు పవన్ కల్యాణ్ కూడా ప్రకటించారు. మీడియాసమావేశంలోనే వారు వివరించారు.కానీ ఏడాది గడుస్తున్నా నాగబాబుకు మంత్రి పదవి దక్కకపోవడానికి కారణం పవన్ కల్యాణ్ మాత్రమేనని చెబుతున్నారు. నాగబాబుకు మంత్రి పదవిపై పవన్ కల్యాణ్ క్లారిటీ కూడాఇచ్చారు. తానే మంత్రి పదవిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేవిషయంపై ఇప్పటి వరకూ చర్చ అంటూ ఏమీ జరగలేదని తెలిపారు. చంద్రబాబు నాయుడు తీసుకోవాల్సిన

నిర్ణయం తీసుకున్నారని, కానీ తాను మాత్రమే దీనిపై ఆలోచిస్తున్నానని చెప్పడంతో పవన్ కల్యాణ్ నిర్ణయం వవల్లనే నాగబాబుకు మంత్రి పదవి ఆగిందని అనుకోవాలి. ఆగస్టులో ఉండవచ్చని పవన్ కల్యాణ్ అప్పుడేచెప్పినా ఆగస్టు ముగిసి నాలుగు నెలలవుతున్నా ఇంకా కార్యరూపం దాల్చలేదు.ఇక నాగబాబుకు మంత్రి పదవి దక్కే అవకాశం కనిపించడం లేదు. కుటుంబంలోని వారికే పదవులు ఇస్తున్నారని, ఒకే సామాజికవర్గానికిపదవులను పంచుతున్నారన్న విమర్శలను ఎదుర్కొనాల్సి వస్తుందని పవన్ కల్యాణ్ వెనకడగువేస్తున్నారంటున్నారు. . ఇప్పటికే జనసేనకు చెందిన ముగ్గురు మంత్రులుంటే అందులో ఇద్దరు కాపు సామాజికవర్గానికిచెందిన వారే. శాసనమండలిలో ఉన్న ఇద్దరు కూడా కాపు సామాజికవర్గానికి చెందిన వారే. ఇక మరో మంత్రి పదవి కూడా కాపు సామాజికవర్గానికి ఇస్తే తనపై కుల ముద్ర పడుతుందేమోనని పవన్ కల్యాణ్ ఆలోచనలోపడి నాగబాబుకు మోకాలడ్డినట్లు అంటున్నారు. మరొకవైపు నాగబాబు అవసరం పార్టీకి ఉంటుందని కూడా పవన్ కల్యాణ్ అభిప్రాయపడుతున్నారు. అందుకే నాగబాబు ఎమ్మెల్సీతో సరిపెట్టుకోవాల్సిందేనని జనసేనవర్గాలే చెబుతున్నాయి.

# ఇండియాకు వరల్డ్ కప్ అందించిన షెఫాలీ వర్మకు ఐసీసీ అవార్డు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మహిళా క్రికెటర్ షెఫాలీ వర్మను ఐసీసీ అవార్డు వరించింది. అంతర్జాతీయ క్రికెట్ లో సత్తా చాటి 2025 నవంబర్ నెలకు గానూ ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్? అవార్డు గెలుచుకుంది. భారత్ వేదికగా జరిగిన 2025 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో షెఫాలీ ప్రదర్శనకు గాను ఈ అవార్డు దక్కింది. మెన్స్ విభాగంలో సౌతాఫ్రికా స్పిన్నర్ సైమన్ హార్మర్ నవంబర్ నెలకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. టీమిండియాపై ఇటీవలే జరిగిన రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో 8.94 యావరేజ్ తో 17 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. "నా తొలి ఐసీసీ మహిళా క్రికెట్ ప్రపంచ కప్ అనుభవం నేను ఊహించినట్లుగా జరగలేదు. కానీ నేను ఎప్పుడూ కోరుకున్న దానికంటే లేదా ఊహించిన దానికంటే చాలా బాగా ముగిసింది. ఫైనల్లో జట్టు విజయానికి నేను సహకరించినందుకు సొంతగడ్డపై ఫ్యాన్స్ ముందు ప్రపంచ కప్ గెలవడంలో చరిత్ర సృష్టించడంలో నేను భాగం కాగలిగినందుకు సంతోషంగా ఉంది. నవంబర్ నెలలో మహిళా క్రీడాకారిణిగా ఎంపిక కావడం నాకు నిజంగా గౌరవంగా ఉంది. ఈ అవార్డును నా సహచరులు, కోచ్‌లు, కుటుంబం, ఇప్పటివరకు నా ప్రయాణానికి మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నాను". అని అవార్డు గెలుచుకున్న తర్వాత షెఫాలీ వర్మ చెప్పుకొచ్చింది.

**వరల్డ్ కప్ ఫైనల్లో బ్యాటింగ్, బౌలింగ్ లో అదుర్స్:**

ఆదివారం (నవంబర్ 2) సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో బ్యాటింగ్ లో అదరగొట్టింది. 78 బంతుల్లోనే 87 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడింది. షెఫాలీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లతో పాటు 2 సిక్సర్లున్నాయి. బ్యాటింగ్ లో ఆకట్టుకున్న షెఫాలీ ఆ తర్వాత తన స్పిన్ తో మాయాజాలం చేసి మ్యాచ్ ను భారత జట్టు వైపుకు తిప్పింది. 20 ఓవర్లో సునే లూస్ ఔట్ (25) చేసి 52 పరుగుల భాగస్వామ్యాన్ని విడగొట్టిన షెఫాలీ..ఆ తర్వాత తాను వేసిన ఓవర్లో మారిజాన్ కాప్ ను 4 పరుగుల వద్ద పెవిలియన్ కు పంపింది. 2 వికెట్ల నష్టానికి 114 పరుగులతో పటిష్టంగా ఉన్న సౌతాఫ్రికా షెఫాలీ ధాటికి రెండు కీలక వికెట్లు చేజార్చుకొని 4 వికెట్ల నష్టానికి 123 పరుగులతో నిలిచింది. షెఫాలీ ఆల్ రౌండ్ ప్రదర్శనకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

**షెఫాలీ ఆల్ రౌండ్ షో తో ఇండియాకు వరల్డ్ కప్:**

ఆదివారం (నవంబర్ 2) ముంబైలోని డీవై పాటి స్టేడియంలో జరిగిన ఈ మెగా ఫైనల్ మ్యాచ్ లో ఓపెనర్ షెఫాలీ వర్మ (78 బాల్స్‌లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 87బీ 2/36), దీప్తి శర్మ (58 బాల్స్‌లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 58బీ 5/39) ఆల్‌రౌండ్ మెరుపులతో హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలోని టీమిండియా 52 రన్స్ తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 298/7 స్కోరు చేసింది.అనంతరం ఛేజింగ్‌లో సఫారీ టీమ్ 45.3 ఓవర్లలో 246 రన్స్‌కే ఆలౌటై ఓడింది. కెప్టెన్ లారా వోల్‌వార్ట్ (98 బాల్స్‌లో 11 ఫోర్లు, 1 సిక్స్‌తో 101) సెంచరీతో పోరాడినా ఫలితం లేకపోయింది. షెఫాలీకి ప్లేయర్ ఆఫ్ మ్యాచ్, దీప్తికి ప్లేయర్ అఫ్ ద సిరీస్? అవార్డులు లభించాయి.

# రూ.15 కోట్లు పక్కా.. ఆసీస్ స్టార్ ఆల్ రౌండర్‌ను టార్గెట్ చేసిన చెన్నై, కోల్‌కతా

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) 2026 సీజన్ కోసం జరగనున్న వేలం ఆసక్తికరంగా మారనుంది. మంగళవారం (డిసెంబర్ 16) అబుదాబిలోని ఎతిహాద్ అరీనాలో మెగా ఆక్షన్ ను నిర్వహించనున్నారు. 350 మంది ఆటగాళ్ల జాబితాను మంగళవారం (డిసెంబర్ 9) బీసీసీఐ ప్రకటించింది. కొంతమంది స్టార్ ఆటగాళ్లు ఈ మినీ వేలంలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. కామెరాన్ గ్రీన్, వెంకటేష్ అయ్యర్, రవి బిష్ణోయ్, డేవిడ్ మిల్లర్, మహేష్ తీక్షణ వంటి స్టార్ ఆటగాళ్లు భారీ ధర పలకడం ఖాయంగా మారింది. స్టీవ్ స్మిత్, డికాక్ లాంటి వెటరన్ ప్లేయర్స్ పై ఆసక్తి నెలకొంది. వీరిలో ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్ కు జాక్ పాట్ ఖాయంగా కనిపిస్తోంది. గ్రీన్ కు మినీ వేలంలో 10 నుంచి 15 కోట్ల ధర పలకడం ఖాయంగా కనిపిస్తుంది. చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ దగ్గర ఎక్కువ పర్స్ ఉండడంతో ఈ రెండు జట్లు ఈ ఆసీస్ స్టార్ కోసం పోటీ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కోల్‌కతా నైట్ రైడర్స్ రూ. 64.3 కోట్లతో .. చెన్నై సూపర్ కింగ్స్ రూ. 43.4 కోట్లతో మినీ ఆక్షన్ లో బరిలోకి దిగుతున్నాయి. మిగిలిన 8 జట్లు దగ్గర రూ.30 కోట్ల లోపే ఉన్నాయి. దీంతో గ్రీన్ ను దక్కించుకునే అవకాశం ఎవరికీ దక్కుతుందో ఆసక్తికరంగా మారింది. జడేజా సూపర్ కింగ్స్ జట్టు నుంచి రాజస్థాన్ కు వెళ్లిపోవడంతో గ్రీన్ పై చెన్నై కన్నేసింది. మరోవైపు కేకేఆర్ జట్టులో రస్సెల్ లేకపోవడంతో ఆ జట్టు ఫ్రాంచైజీ ఎలాగైనా గ్రీన్ ను దక్కించుకోవాలని చూస్తోంది.

**కామెరాన్ గ్రీన్ ఐపీఎల్ హిస్టరీ:**



ఆస్ట్రేలియన్ స్టార్ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ ఐపీఎల్?లో ఆర్సీబీ, ముంబై ఫ్రాంచైజీలు తరుపున ప్రాతినిధ్యం వహించాడు. క్యాచ్ రిచ్ లీగులో ఇప్పటి వరకు 29 మ్యాచులు ఆడిన గ్రీన్ ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలతో సహా 41.5 సగటుతో 707 పరుగులు చేశాడు. ఫాస్ట్ బౌలింగ్?తో పాటు టాప్ ఆర్డర్ నుంచి మిడిల్ ఆర్డర్ వరకు ఎక్కడైనా బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఉన్న గ్రీన్ వెన్నుముక గాయం కారణంగా 2025 ఐపీఎల్ సీజన్?కు దూరమయ్యాడు. గాయం కారణంగా టోర్నీకి అందుబాటులో ఉండకపోవడంతో ఆర్సీబీ అతడిని రిటైన్ చేసుకోలేదు. గాయం నుంచి కోలుకుని తిరిగొచ్చిన ఈ ఆల్ రౌండర్ ఈ ఏడాది ఆసీస్ తరుపున దుమ్మురేపుతున్నాడు. ఈ సంవత్సరం ఆడిన ఎనిమిది %20×% లలో 169 స్ట్రైక్ రేట్‌తో సగటున 43 పరుగులు సాధించాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్ వేలానికి కూడా తన పేరును రిజిస్టర్ చేసుకున్నాడు.

# ఓవర్సీస్ స్లాట్స్‌పై అందరి దృష్టి.. వేలంలో ఏ జట్టు ఎంతమంది విదేశీ ఆటగాళ్లను కొంటారంటే..?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో విదేశీ ఆటగాళ్లపై ఫుల్ డిమాండ్ ఉంటుంది. ప్లేయింగ్ 11లో నలుగురు విదేశీ ఆటగాళ్లకు మాత్రమే చోటు దక్కుతుంది. ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు కూడా విదేశీ ఆటగాళ్లపై భారీ హైప్ నెలకొంది. డేవిడ్ మిల్లర్, మహేష్ తీక్షణ, హసరంగా, కామెరూన్ గ్రీన్, లివింగ్ స్టోన్ లాంటి ఆటగాళ్లు ఈ మెగా వేలంలో కోట్లు కొల్లగొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. స్టీవ్ స్మిత్, డికాక్ లాంటి సీనియర్ ప్లేయర్స్ పై ఆసక్తి నెలకొంది. మరో 24 గంటల్లో ఫ్రాంచైజీలు, ప్లేయర్స్, ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్న ఐపీఎల్ ఆక్షన్ ప్రారంభం కానుంది. మంగళవారం (డిసెంబర్ 16) అబుదాబిలోని ఎతిహాద్ అరీనాలో మెగా ఆక్షన్ ను నిర్వహించనున్నారు. మినీ వేలం కావడంతో ఒక్క రోజు మాత్రమే వేలం ఉంటుంది. 350 మంది ఆటగాళ్ల జాబితాను మంగళవారం (డిసెంబర్ 9) బీసీసీఐ ప్రకటించింది. 350 మంది ఆటగాళ్లలో 240 మంది ఇండియన్ ప్లేయర్స్ కాగా.. మిగిలిన 110 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఈ జాబితాలో 112 మంది క్యాప్డ్ ప్లేయర్లు ఉంటే.. 238 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు వేలానికి సిద్ధంగా ఉన్నారు. 238 మందిలో 224 మంది ఇండియన్స్ కాగా.. కేవలం 14 మంది అన్‌క్యాప్డ్ విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఈ మెగా ఆక్షన్ లో మొత్తం 77 స్లాట్‌లు అందుబాటులో ఉంటాయి. వాటిలో 31 విదేశీ ఆటగాళ్లకు ఉన్నాయి. మొత్తం 10 జట్ల వద్ద రూ. 237.55 కోట్లు ఉన్నాయి. స్క్వాడ్ లో 25 మంది ప్లేయర్స్ ఉండాలి. వీరిలో 17 మంది భారత క్రికెటర్లు.. 8 మంది విదేశీ ఆటగాళు ఉండాలి. ఏ జట్టు దగ్గర ఎంతమంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారో ఇప్పుడు చూద్దాం..

**కోల్‌కతా నైట్ రైడర్స్ – రూ. 64.3 కోట్లు:**

కోల్‌కతా నైట్ రైడర్స్ దగ్గర ఇద్దరు విదేశీ ఆటగాళ్లు మాత్రమే ఉన్నారు. వెస్టిండీస్ ఆటగాళ్లు సునీల్ నరైన్, రోవ్ మెన్ పావెల్ కేకేఆర్ జట్టులో ఉన్నారు. వారు ఐపీఎల్ 2026 మినీ వేలంలో 6 మంది విదేశీ ఆటగాళ్లు కొనాల్సి ఉంది.

**చెన్నై సూపర్ కింగ్స్ – 43.4 కోట్లు:**

చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో నలుగురు విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. డెవాల్డ్ బ్రేవీస్, నాథన్ ఎల్లిస్, జెమీ ఓవర్ టన్, నూర్ అహ్మద్ ను %జూఖ% రిటైన్ చేసుకుంది. వారు ఐపీఎల్ 2026 మినీ వేలంలో 4 గురు విదేశీ ఆటగాళ్లు కొనాల్సి ఉంది.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ – 25.5 కోట్లు:**

సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్రావిస్ హెడ్, కమిందు మెండిస్, బ్రైడన్ కార్సే, పాట్ కమిన్స్, ఎషాన్ మలింగ, హెన్రిచ్ క్లాసన్ లను రిటైన్ చేసుకుంది. వారు ఐపీఎల్ 2026 మినీ వేలంలో 4 గురు విదేశీ ఆటగాళ్లు కొనాల్సి ఉంది.

**లక్నో సూపర్ జెయింట్స్ – 22.95 కోట్లు:**

లక్నో సూపర్ జెయింట్స్ నికోలస్ పూరన్, ఐడెన్ మర్క్రామ్, మాథ్యూ బ్రీట్జ్కే, మిచెల్ మార్ష్ లను రిటైన్ చేసుకుంది. వారు ఐపీఎల్ 2026 మినీ వేలంలో ఇద్దరు విదేశీ ఆటగాళ్లు కొనాల్సి ఉంది.

**ఢిల్లీ క్యాపిటల్స్ – 21.8 కోట్లు**

ఢిల్లీ క్యాపిటల్స్ ట్రిస్టన్ స్టబ్స్, మిచెల్ స్టార్క్, దుష్మంత చమీర లను రిటైన్ చేసుకుంది. వారు ఐపీఎల్ 2026 మినీ వేలంలో ఐదుగురు విదేశీ ఆటగాళ్లు కొనాల్సి ఉంది.

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు – 16.4 కోట్లు:**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫిల్ సాల్ట్, టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, జాకబ్ బెథెల్, జోష్ హేజిల్‌వుడ్, నువాన్ తుషార లను రిటైన్ చేసుకుంది. వారు ఐపీఎల్ 2026 మినీ వేలంలో ఇద్దరు విదేశీ ఆటగాళ్లు కొనాల్సి ఉంది.

**రాజస్థాన్ రాయల్స్ – 16.05 కోట్లు:**

రాజస్థాన్ రాయల్స్ షిమ్రోన్ హెట్మెయర్, లుహాన్ డ్రే ప్రిటోరియస్, డోనోవన్ ఫెరీరా, సామ్ కుర్రాన్, క్వేన్ మఫాకా, బర్గర్ లు రాజస్థాన్ జట్టులో ఉన్నారు. వారు ఐపీఎల్ 2026 మినీ వేలంలో ఒకరిని మాత్రమే కొనాల్సి ఉంది.

**గుజరాత్ టైటాన్స్ – 12.9 కోట్లు:**

గుజరాత్ టైటాన్స్ జోస్ బట్లర్, కగిసో రబడ, రషీద్ ఖాన్, గ్లెన్ ఫిలిప్స్ లను రిటైన్ చేసుకుంది. వారు ఐపీఎల్ 2026 మినీ వేలంలో నలుగురిని కొనాల్సి ఉంది.

**పంజాబ్ కింగ్స్ – 11.5 కోట్లు**

మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మిచెల్ ఓవెన్, లాకీ ఫెర్గూసన్, బార్ట్ లెట్, మార్కో జాన్సెన్ లను రిటైన్ చేసుకుంది. వారు ఐపీఎల్ 2026 మినీ వేలంలో ఇద్దరిని కొనాల్సి ఉంది.

**ముంబై ఇండియన్స్ – 2.75 కోట్లు**

కార్బిన్ బాష్, మిచెల్ సాంట్నర్, ర్యాన్ రికెల్ టన్, ట్రెంట్ బౌల్ట్, విల్ జాక్స్, రూథర్ ఫోర్డ్, ఏఎమ్ గజన్‌ఫర్ లు ముంబై జట్టులో ఉన్న విదేశీ ఆటగాళ్లు. వారు ఐపీఎల్ 2026 మినీ వేలంలో ఒకరిని మాత్రమే కొనాల్సి ఉంది.

# 'ధురంధర్' తెలుగు రైట్స్ ఎవరికి? అల్లు బాస్ దిగారా?





బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ లీడ్ రోల్ లో నటించిన మాస్ యాక్షన్ డ్రామా ధురంధర్ రీసెంట్ గా రిలీజ్ అయిన విషయం తెలిసిందే. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతూ దూసుకుపోతోంది. డిసెంబర్ 5వ తేదీన మూవీ రిలీజ్ అవ్వగా.. ఇప్పటికీ అదిరిపోయే కలెక్షన్స్ ను సాధిస్తోంది.మూడు రోజుల్లోనే రూ.100 కోట్లు సాధించిన ధురంధర్.. ఇప్పటి వరకు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. దీంతో భారీ బడ్జెట్ తో రూపొందిన ఆ సినిమా.. 2025 బాలీవుడ్ టాప్ గ్రాసర్స్ లో ఒకటిగా నిలిచేలా కనిపిస్తోంది. అయితే ఇప్పుడు సినీ వర్గాల్లో కొత్త టాక్ వినిపిస్తోంది. ధురందర్ మూవీ తెలుగులో కూడా విడుదల కానుందని వార్తలు వస్తున్నాయి.హిందీలో భారీ విజయం సాధించిన సినిమాను.. ఇప్పుడు తెలుగు వెర్షన్ ను రిలీజ్ చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ లో రణవీర్ కు మంచి ఫ్యాన్ బేస్ ఉండడంతో త్వరలో విడుదల చేస్తారని సమాచారం. తెలుగు స్టైల్ కు తగ్గట్టు డబ్బింగ్ ను చేపడుతున్నారని తెలుస్తోంది. మరికొద్ది రోజుల్లో అధికారికంగా ప్రకటించనున్నారని వినికిడి.అయితే డిసెంబర్ 19వ తేదీ.. ధురంధర్ మూవీ తెలుగు వెర్షన్ రిలీజ్ కు సరైన డేట్ అని అనేక మంది నెటిజన్లు ఇప్పుడు సోషల్ మీడియాలో అభిప్రాయపడుతున్నారు. డిసెంబర్ 25వ తేదీన పలు సినిమాలు విడుదలవుతుండటంతో.. ముందు వారం విడుదల చేస్తే బెటర్ అని అంటున్నారు. అప్పటి లోపల మేకర్స్.. పనులు కంప్లీట్ చేస్తారో లేదో మరి.అదే సమయంలో తెలుగులో ఇప్పుడు ఎవరు రిలీజ్ చేస్తారన్నది కూడా హాట్ టాపిక్ గా మారింది. టాలీవుడ్ వెర్షన్ మూవీ రైట్స్ కు భారీ డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. గట్టి పోటీ నెలకొన్నట్లు కూడా టాక్ వినిపిస్తోంది. గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ బ్యానర్ పై నిర్మాత అల్లు అరవింద్ విడుదల చేసేందుకు రంగంలోకి దిగుతున్నారని వార్తలు వస్తున్నాయి.అయితే అల్లు బాస్.. రీసెంట్ గా బాలీవుడ్ లో సూపర్ హిట్ గా నిలిచిన ఛావాను విడుదల చేసిన విషయం తెలిసిందే. హిందీ వెర్షన్ వచ్చిన కొన్ని రోజులకు తెలుగులో రిలీజ్ అయిన ఆ సినిమా.. భారీ వసూళ్లు సాధించింది. రూ.15 కోట్లకు పైగా వసూళ్లు సాధించి భారీ లాభాలు అందించింది. దీంతో ఇప్పుడు ధురంధర్ ను ఆయనే రిలీజ్ చేసే ఛాన్స్ ఉందని ప్రచారం జరుగుతోంది. మరి అందులో నిజమెంత ఉందో తెలియాలంటే వేచి చూడాలి.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965